


# విజయభాను




విశాఖపట్నం, ఆదివారం 29-12-2019 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 96 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## విశ్వవ్యాప్తంగా
# విశాఖ ఖ్యాతి

- సాగరతీరంలా జనసందోహం
- హైలెట్‌గా నిలిచిన లేజర్ స్పెషల్ షో
- స్థానికత ఉట్టిపడేలా సాంస్కృతిక కార్యక్రమాలు
- విశాఖ ఉత్సవ్‌ను ప్రారంభించిన సీఎం జగన్



విశాఖపట్నం : విశాఖ ఖ్యాతిని విశ్వవ్యాప్తంగా ఇనుమడింపజేసేలా రెండు రోజుల పాటు ఆర్‌కే బీచ్‌లో నిర్వహించనున్న విశాఖ ఉత్సవ్‌ను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ శనివారం సాయంత్రం ప్రారంభించారు. సీఎం రాకతో సాగర తీరం జనసందోహంలా మారింది. థాంక్యూ సీఎం నినాదం హెూరెత్తింది. వేదికపైకి వచ్చిన సీఎం జగన్‌కు రాజ్యసభ సభ్యుడు టి.సుబ్బిరామిరెడ్డి శాలువా కప్పి సత్కారం చేశారు. ముఖ్యమంత్రి రాక సందర్భంగా ఏర్పాటు చేసిన లేజర్ షో విశాఖ ఉత్సవ్‌కి హైలైట్‌గా నిలిచింది. దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్‌కు వాళు లర్పించిన అనంతరం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నవరత్నాలు పథకాల్ని వివరిస్తూ.. లేజర్ స్పెషల్ షో ప్రదర్శించారు.

స్థానికత ఉట్టిపడేలా సాంస్కృతిక కార్యక్రమాలతో ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. 'మీ అందరి ఆప్యాయతలు, ప్రేమానురాగాల మధ్య ఈ రోజు విశాఖ ఉత్సవాలను ఇప్పేడే ఇక్కడే ప్రారంభిస్తున్నాం' అని సీఎం జగన్ అనగానే లేజర్ షో ద్వారా విశాఖ ఉత్సవ్ ప్రారంభమైంది.

# థాంక్యూ జగనన్న

- సీఎం జగన్‌కు ఘనస్వాగతం
- 24 కి.మీ. మేర మానవహారం
- ఎగ్జిక్యూటివ్ రాజధానిగా విశాఖ అభివృద్ధికి బీజం
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



విశాఖ సిటీః డైనమిక్ సీఎంగా అనతికాలంలోనే పేరు సంపాదించిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చారిత్రాత్మక నిర్ణయాలలో భాగంగా రాష్ట్రం మొత్తం అభివృద్ధి జరగాలనే సంకల్పంతో వికేంద్రీకరణ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రజలంతా ఆహ్వానిస్తున్నారు. ముఖ్యంగా ఏళ్ల తరబడి అభివృద్ధికి నోచుకోని ఉత్తరాంధ్రలో విశాఖ వేదికగా ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్‌ను ప్రకటించడంతో ఉత్తరాంధ్ర ప్రజలలో ఆనందోత్సాహాలు వెల్లివిరిసాయి. ఈ తరుణంలో విశాఖ ఉత్సవాలకు ముఖ్య అతిథిగాహాజరై ప్రారంబించేందుకు విచ్చేసిన సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ప్రజలు అపూర్వ స్వాగతంతో నీరాజనాలు పలికారు. విశాఖ ను పరిపాలన రాజధాని గా ప్రకటించిన తరువాత మొదటి సారిగా విశాఖ వచ్చిన నేపద్యంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికారు. విమాశ్రయం నుండి కె కె రాజు తో పాటు పార్టీ శ్రేణులు పూల వర్షం కురిపిస్తూ రాగా బిర్లా జంక్షన్ నుండి ఉత్తర నియోజకవర్గ కార్యకర్తలు నాయకులు కలిసి బారి ర్యాలీ వచ్చి స్వాగతం పలికీ రైల్వే న్యూ కొలనీ వరకు కొనసాగారు .

ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె. రాజు ఆధ్వర్యంలో భారీ స్వాగత ఏర్పాట్లను నిర్వహించారు. విశాఖ విమానాశ్రయం నుండి 24 కి.మి. మేర మానవహారంగా ఒర్పడి నగర ప్రజలంతా థాంక్యూ జగనన్న నినాదంతో స్వాగతాలు పలికారు. నగర ప్రజలతో పాటు తూర్పు గోదావరి, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల నుండి కూడా అధిక సంఖ్యలో ప్రజలు విచ్చేసి తరువాయి 2లో..

# గ్రేటర్ రహదారులకు శంకుస్థాపన



సిరిపురం: రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి విఎంఆర్డిఏ ద్వారా 380 కోట్ల రూపాయలతో చేపడుతున్న పలు పనులకు శనివారం శంకుస్థాపనలు చేశారు. రూ.56.55 కోట్ల రూపాయలతో చేపట్టనున్న కైలాసగిరి అభివృద్ధి పనులకు, 88 కోట్లతో కాపులుప్పాడలో 15 ఎకరముల విస్తీర్ణంలో చేపట్టనున్న నేచురల్ హిస్టరి పార్క్ అండ్ మ్యూజియం , 40 కోట్ల రూపాయలతో బీచ్ ఫ్రంట్ నందు ఇంటెగ్రటెడ్ మ్యూజియం, 37 కోట్ల రూపాయలతో నిర్మించనున్న ప్లానేటోరియమ్ పనులకు కైలాసగిరిపై శంకుస్థాపన గావించారు. డా.వై.ఎస్.ఆర్. సెంట్రల్ పార్క్ నందు 80 కోట్ల రూపాయలతో సిరిపురం నందు చేపట్టబోయే ముల్టీ లెవెల్ కార్ పార్కింగ్, 80 కోట్లతో రాం నగర్ వద్ద చేపట్టనున్న వాణిజ్య సముదాయానికి 22.43 కోట్లతో మూడు మాస్టర్ ప్లాన్ రోడ్లు, 42.34 కోట్లతో పి.సి పి.ఐ.ఆర్ రహదారులకు శంకుస్థాపన గావించారు. డా.వై.ఎస్.ఆర్. సెంట్రల్ పార్క్ నందు స్వర్గీయ వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి విగ్రహం పదాల వద్ద పుష్పాలతో అభిషేకించి నివాళు లర్పించారు. అనంతరం మ్యూజికల్ ఫౌంటెన్ తరువాయి 2లో..

# కైలాసగిరిపై
# ప్లానిటోరియం పనులకు శంకుస్థాపన

## రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి

విశాఖ పట్నంః రాష్ట్ర ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి జిల్లా పర్యటనలో భాగంగా శనివారం సాయంత్రం కైలాసగిరిపై పలు అభివృద్ది పనులకు శంకుస్థాపన గావించారు.

రూ.56.55 కోట్ల తో కైలాసగిరి అభివృద్ధి పనులు. రూ 88 కోట్లతో కాపులుప్పాడలో గల 15 ఎకరాల విస్తీర్ణంలో చేపట్టనున్న నాచురల్ హిస్టరీ పార్క్ అండ్ మ్యూజియం. రూ 40 కోట్లతో బీచ్ ఫ్రంట్ నందు ఇంటిగ్రేటెడ్ మ్యూజియం. రూ 37 కోట్లతో కైలాసగిరి పై నిర్మించనున్న ప్లానిటోరియం నిర్మాణ పనులు. మొత్తం రూ 221.55 కోట్ల విలువైన ప్రాజెక్టులకు రాష్ట్ర ముఖ్య మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు ముత్తం శెట్టి శ్రీనివాస్ రావు, బొత్స సత్యనారాయణ, జిల్లా ఇంఛార్జి మంత్రి కురసాల కన్నబాబు, ఎం.పీ.లు విజయసాయి రెడ్డి, ఎం.వీ.వీ.సత్యనారాయణ, భీసెట్టి సత్యవతి, వీ.ఎం.ఆర్.డీ.ఏ. చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్ ,శాసన సభ్యులు, జిల్లా కలెక్టర్, వీ.ఎం.ఆర్.డీ.ఏ. కమీషనర్, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్య లో హాజరయ్యారు.



## డిజిటల్ లావాదేవీలకు ఊపునిచ్చేందుకు
# కేంద్ర ప్రభుత్వం చర్యలు



న్యూఢిల్లీ : డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం కొన్ని చర్యలను ప్రకటించింది. డిజిటల్ చెల్లింపుల వ్యవస్థను బలోపేతం చేయడానికి, నగదు తక్కువగా అవసరమయ్యే ఆర్థిక వ్యవస్థ దిశగా అడుగులు వేయడానికి ఈ చర్యలు దోహదపడతాయని ప్రభుత్వం భావిస్తోంది.

మర్చంట్ డిస్కౌంట్ రేటు (ఎండీఆర్) లేకుండా డిజిటల్ లావాదేవీలు నిర్వహించేందుకు నిర్ణీత చెల్లింపు తరువాయి 2లో..

# ఇన్ సైడర్ ట్రేడింగ్ జరగక పోతే మీకెందుకు భయం?

## టీడీపీ అధినేత చంద్రబాబుకు సూటి ప్రశ్న

## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ కార్యదర్శి విజయ సాయిరెడ్డి

విశాఖ : ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడుపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ కార్యదర్శి విజయ సాయిరెడ్డి ట్విటర్ వేదికగా విరుచుకుపడ్డారు. నిన్నటి చంద్రబాబు నాయుడు ప్రెస్ కాన్ఫరెన్సు సంతాప సమావేశంలా ఉంది. మీరు అంత నిప్పు, పత్తి గింజ అయితే ఇన్ సైడర్ ట్రేడింగ్ జరగనే లేదు. మా అందరికీ ఒకేసారి కల వచ్చి 4 వేల ఎకరాల భూములు కొనుగోలు చేశామని చెప్పండి. దీనిపై దర్యాప్తు చేసి మాపై పడిన నింద తొలగించమని సీబీఐని కోరండి.

ఏం లేకపోతే మీకెందుకు భయం? ఇన్ సైడర్ ట్రేడింగ్ జరగక పోతే టీడీపీ నాయకులు, చంద్రబాబు వర్గం రియల్ ఎస్టేట్ వ్యాపారులు నాలుగు వేల ఎకరాల భూమిని కూడబలుక్కున్నట్టు ఎలా కొంటారు? 2014 జూన్‌లో బాబు సిఎం అయ్యారు. డిసెంబర్‌లో అమరావతిని క్యాపిటల్‌గా ప్రకటించే లోపే ఐదు నెలల్లో ఎగబడి కొన్నారంటే తెలియడం లేదా? అని సూటిగా ప్రశ్నించారు.

రాజధాని కోసం చంద్రబాబు మార్కెటింగ్ మేనేజర్ అవతారం ఎందుకెత్తారో ఢిల్లీ మీడియా వర్గాలకు అప్పట్లో అంతుబట్టలేదు. రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసమని ఇప్పుడర్థమైంది. ప్రజా ధనంతో దేశాలు తిరిగి అమరావతిపై ప్రెజెంటేషన్లు ఇచ్చాడు. పెట్టుబడుల కోసమైతే వెనకబడిన జిల్లాల గురించి ప్రస్తావించొచ్చు తరువాయి 2లో..



# ముఖ్యమంత్రి జగన్‌కు పూల వర్షంతో కృతజ్ఞత పూర్వక స్వాగతం పలికిన

## వైసీపీ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కె.కె.రాజు




కంచరపాలెం : అభివృద్ధి వికేంద్రీకరణలో భాగంగా విశాఖను ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ ప్రతిపాదన చేసిన అనంతరం తొలిసారిగా నగర పర్యటనకు వచ్చిన సీఎం జగన్‌కు ఘనస్వాగతం లభించింది. విశాఖ విమానాశ్రయం నుంచి కైలాసగిరి, ఆర్కేబీచ్ లోని విశాఖ ఉత్సవ్ వేదిక వరకూ దాదాపు 24 కిలోమీటర్ల మేర భారీ మానవహారం నిర్వహించారు. శనివారం మధ్యాహ్నం 3.50 గంటలకు విశాఖ విమానాశ్రయం నుంచి బయలుదేరిన సీఎం జగన్‌కు దారిపొడవునా కృతజ్ఞత పూర్వక స్వాగతం లభించింది. ఈ మేరకు వైసీపీ ఉత్తర నియోజకవర్గం సమన్వయ కర్త కె.కె. రాజు ఆధ్వర్యంలో బిర్లా కూడలి వద్ద వైసిపి కార్యకర్తలు స్థానిక ప్రజలు ముఖ్యమంత్రి జగన్ కాన్వాయ్ పై పూల వర్షం కురిపించారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి బాటలు వేస్తున్న ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికేందుకు పెద్ద ఎత్తున జనం తరలి వచ్చారు. ఇలా సీఎం వచ్చే దారిలో స్వాగత మానవ తోరణంతో సీఎంకు థాంక్స్ అంటు నినాదాలు చేశారు. కాన్వాయ్ వాహనంలో ముఖ్యమంత్రి ఎడమవైపున ఉంటారు. దీంతో రోడ్డుకు ఒకవైపున మాత్రమే నిలబడి ఆత్మీయ కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా పార్లమెంట్ మైనారిటీ సెల్ అద్యక్షుడు బర్కత్ అలీ జిల్లా ఎస్సి సెల్ అద్యక్షుడు రెయ్యి వెంకటరమణ,నెట్టిమి ఉదయ్ బాస్కర్, మైనార్టీ నాయకులు షేక్ బాబ్జి, పప్పల సునిత, మాజీ కార్పొరెటర్ సదరం చిన్నప్పరావు, నంబాల ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## థాంక్యూ జగనన్న

జగన్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. శనివారం మధ్యాహ్నం 3.50 గంటలకు విశాఖ విమానాశ్రయం నుంచి బయలుదేరిన సీఎం జగన్‌కు దారిపొడవునా కృతజ్ఞత పూర్వక స్వాగతం లభించింది. సీఎం కాన్వాయ్‌పై పూల వర్షం కురిపించారు. బెలూన్లను గాల్లోకి విసిరి తమ అభిమానాన్ని చాటుకున్నారు. చిన్నా, పెద్ద అనే తేడా లేకుండా గంటల తరబడి రోడ్డుపై నిల్చోని తమ అభిమాన నేత జగనన్న కోసం ఎదురు చూశారు. ప్లకార్డులు, జెండాలు పట్టుకొని సీఎం జగన్‌కు అపూర్వ

స్వాగతం పలికారు. జై జగన్.. జయహో జగనన్న అనే నినాదాలతో విశాఖపట్నం మార్మోగింది. కారులో ఉన్న సీఎం జగన్‌తో సెల్ఫీలు దిగేందుకు జనం పోటీపడ్డారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి బాటలు వేస్తున్న ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికేందుకు పెద్ద ఎత్తున జనం తరలి వచ్చారు. కైలాసగిరి నుంచి సెంట్రల్ పార్క్‌కు, సెంట్రల్ పార్క్ నుంచి ఆర్‌కేబీచ్‌కు ఇలా సీఎం వచ్చే దారిలో స్వాగత మానవ తోరణంతో సీఎంకు థాంక్స్ చెప్పారు. కాన్వాయ్ వాహనంలో ముఖ్యమంత్రి ఎడమవైపున ఉంటారు. దీంతో రోడ్డుకు ఒకవైపున మాత్రమే నిలబడి ఆత్మీయ కృతజ్ఞతలు తెలియజేశారు. రాజధానిగా ప్రతిపాదించిన కొద్ది రోజుల్లోనే విశాఖ అభివృద్ధికి బీజం వేస్తూ ఏకంగా రూ.1285.32 కోట్ల పనులు ఆయన చేతుల మీదుగా శ్రీకారం చుట్టుకోనున్నాయి.

విశాఖపట్నంపై ఆది నుంచీ ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి .. రాజధాని ప్రతిపాదన తర్వాత విశ్వ నగరాన్ని ప్రపంచానికి కొత్తగా పరిచయం చేసేలా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఒకేసారి ఏకంగా రూ.1285.32 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. శనివారం విశాఖ విమానాశ్రయం నుంచి రోడ్డు మార్గంలో ర్యాలీగా నేరుగా కైలాసగిరికి వెళ్లిన సీఎం అక్కడ వీఎంఆర్‌డీఏ ఆధ్వర్యంలో చేపట్టనున్న రూ.379.82 కోట్ల పనులకు శంకుస్థాపన చేశారు. కైలాసగిరిపై రూ.37 కోట్లతో నిర్మించనున్న ప్లానెటోరియానికి శంకుస్థాపన చేశారు. అక్కడ నుంచి బయలుదేరి నేరుగా వైఎస్సార్ సెంట్రల్ పార్క్‌కు వెళ్లి జీవీఎంసీ చేపట్టనున్న రూ.905.50 కోట్ల పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.

## డిజిటల్ లావాదేవీలకు ఊపునిచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు

విధానంగా రూపే, యూపీఐలను డిపార్ట్‌మెంట్ ఆఫ్ రెవిన్యూ (డీఓఆర్) నోటిఫై చేయబోతున్నట్లు శనివారం కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

రూ.50 కోట్లు లేదా అంతకన్నా ఎక్కువ టర్నోవర్ కలిగిన అన్ని కంపెనీలు తమ కస్టమర్లు తమకు చెల్లించవలసిన చెల్లింపులను రూపే డెబిట్ కార్డు, యూపీఐ క్యూఆర్ కోడ్ ద్వారా చెల్లించే సదుపాయం తప్పనిసరిగా కల్పించాలని డిపార్ట్‌మెంట్ ఆఫ్ రెవిన్యూ ఆదేశాలు జారీ చేస్తుందని ఈ ప్రకటన తెలిపింది.

2019-20 బడ్జెట్ ప్రసంగంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ చెప్పినదాన్నిబట్టి డిజిటల్ లావాదేవీలపై ఛార్జీలు వసూలు చేసే అవకాశం ఉండకపోవచ్చునని తెలుస్తోంది. రూ.50 కోట్లు లేదా అంతకన్నా ఎక్కువ టర్నోవరు కలిగిన సంస్థలు తమ కస్టమర్లు తమకు చెల్లించవలసిన సొమ్మును భీమ్ యూపీఐ, ఆధార్ పే, డెబిట్ కార్డులు, నెఫ్ట్, ఆర్‌టీజీఎస్ వంటి పద్ధతుల్లో చెల్లించేందుకు సదుపాయం కల్పిస్తే, అటు కస్టమర్లకు కానీ, ఇటు వ్యాపారులకు కానీ ఎటువంటి ఛార్జీలు లేదా మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) విధించబోమని నిర్మల సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో చెప్పిన సంగతి తెలిసిందే.

నిర్మల సీతారామన్ శనివారం బ్యాంకర్లతో సమావేశం నిర్వహించారు. బ్యాంకులు తీసుకునే తెలివైన నిర్ణయాలకు ప్రభుత్వం మద్దతిస్తుందని తెలిపారు.

## ఇన్ సైడర్ ట్రేడింగ్ జరగక పోతే మీకెందుకు భయం?

కదా?.. అని విజయ సాయిరెడ్డి విమర్శించారు. కాగా విశాఖలో ఇన్‌సైడర్ ట్రేడింగ్ జరిగిదంటూ టీడీపీ చేస్తున్న ఆరోపణలు అర్థరహితమని ఎంపీ విజయ సాయిరెడ్డి అన్నారు. ఆరోపణలపై సీబీఐతో విచారణ కోరవచ్చని ఆయన పేర్కొన్నారు. చంద్రబాబు తన కుటుంబం మాత్రమే బాగుండాలనే వ్యక్తి అని, ఆయనది కుటిలమైన మనస్తత్వం అని అన్నారు. చంద్రబాబు తాను తప్ప ఎవరూ ఎదగకూడదనుకునే నైజం ఉన్న వ్యక్తి అని మండిపడ్డారు. కాగా విశాఖ ఉత్సవ్ సందర్భంగా ఎంపీ విజయ సాయిరెడ్డి శనివారం ఉదయం వైఎస్సార్ సెంట్రల్ పార్క్‌లో ఫ్లవర్ షో ను ప్రారంభించారు.

## నగరంలో రహదారులకు శంకుస్థాపన

వద్ద కొంత సేపు ఉండి దేశభక్తి గీతాలతో కూడిన ఫౌంటెన్ నృత్యాన్ని తిలకించారు. పలు ప్రాజెక్టులపై తయారుచేసి ప్రదర్శించిన సూక్ష్మ చిత్రాన్ని తిలకించారు. విఎంఆర్డీఏ, జీవీఎంసీ కమిషనర్లు కోటేశ్వర రావు, సృజన ప్రాజెక్టులపై ముఖ్యమంత్రికి వివరించారు. ముఖ్యమంత్రి గారికి విఎంఆర్డిఏ ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస రావు స్వాగతం పలికారు. అనంతరం జ్ఞాపికతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు బొత్స సత్యనారాయణ, కురసాల కన్నబాబు, ముత్తంశెట్టి శ్రీనివాస రావు, పార్లమెంట్ సభ్యులు విజయసాయి రెడ్డి, ఎంవివి సత్యనారాయణ, సత్యవతి, జిల్లా కలెక్టర్ వినయ్ చంద్ , పలువురు శాసన సభ్యులు అధికారులు పాల్గొన్నారు.

## రాజభాష హిందీని ఆదరించాలి

భీమునిపట్నం : భీమిలి మండలం తాటితూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సెప్టెంబర్ నెలలో జరిగిన హిందీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. తాటితూరు పాఠశాల నుంచి 52మంది విద్యార్థులు పరిచయ, ప్రాథమిక,మధ్యమ పరీక్షలు రాయగా మొత్తం విద్యార్థులు ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణత సాధించి నట్లు పాఠశాల ఇన్ ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు టి.ఎ సత్యనారాయణ తెలిపారు.అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉత్తర, దక్షిణ భారతదేశాలలో హిందీ భాష వారధిగా పనిచేస్తుందనీ అన్నారు. విద్యార్థి దశలోనే హిందీ పై పట్టు సాధించాలనీ అన్నారు. హిందీ ఉపాధ్యాయులు టి.ఎస్.వి ప్రసాదరావు మాట్లాడుతూ మన రాష్ట్రంలో హిందీని ప్రతిఒక్కరూ ఆదరించాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసరావు,సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఇంగ్లీషు ఒలింపియాడ్‌లో

# జల్లూరు విద్యార్థుల ప్రతిభ

కోటవురట్ల : జల్లూరు జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు ఇంగ్లీషు ఒలింపియాడ్‌లో ప్రతిభ చూపారు. పలు విభాగాల్లో బంగారు, వెండి, కాంస్య పతకాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చారు. సైన్స్ ఒలింపియాడ్ ఫౌండేషన్(న్యూఢిల్లీ) ఆధ్వర్యంలో ఈ ఏడాది నవంబరు 5వ తేదీన పాఠశాల స్థాయిలో ఒలింపియాడ్ నిర్వహించారు. 67 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఫౌండేషన్ విడుదల చేసిన ఫలితాల్లో 63 మంది ఉత్తీర్ణత సాధించారు. విద్యార్థులకు తర్ఫీదు నిచ్చిన ఆంగ్ల ఉపాధ్యాయుడు కాసా వెంకటశ్రీనివాసరావును అధ్యాపక అభీందదం అభినందించింది. తొమ్మిదో తరగతి నుంచి బి.దివ్యజ్యోతి, జి.లీలా శంకరి, సిహెచ్.రజని, 8వ తరగతి నుంచి కన్నూరు శ్రీదేవి, 7వ తరగతిలో ఎల్.సిద్దూ, కె.హరిశ్చంద్రప్రసాద్, 6వ తరగతి నుంచి ఎస్‌విఎల్.సాయిపవన్ బంగారు పతకాలు, 6వ తరగతికి చెందిన కె.నందిని, ఎన్.నందిని వెండి పతకాలు సాధించి జోనల్ స్థాయిలో నిర్వహించే రెండో స్థాయి పరీక్షకు అర్హత సాధించినట్టు హెచ్‌ఎం రమణమూర్తి తెలిపారు.

## జనవరి 8న జరగబోయే సమ్మెలో

# కార్మికులంతా పాల్గొనాలి

భీమునిపట్నం : కేంద్ర ప్రభుత్వ కార్మిక,ఉద్యోగ,ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ 2020 జనవరి 8న దేశవ్యాప్త జనరల్ సమ్మెకు సిఐటియు తోపాటు 11 కేంద్ర ట్రేడ్ యూనియన్ల పిలుపు మేరకు కార్మికులంతా సమ్మెలో పాల్గొనాలని సిఐటియు డివిజన్ నాయకులు ఆర్.ఎస్. ఎన్ మూర్తి తెలిపారు. సిఐటియు కార్యాలయంలో కార్మికుల తో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, కార్మికుల నిజవేతనాలు పడిపోయి జీవనప్రమాణాలు దిగిజారిపోయాయని అన్నారు.అనేకచోట్ల కనీస వేతనాలు కూడా అమలులో లేవని తెలిపారు. కార్మికులకు వర్తించే చట్టబద్ధమైన సౌకర్యాలు పి.ఎఫ్,ఇ.ఎస్.ఐ,గ్రాట్యుటీ,బోనస్, సెలవులు ,ప్రమాదాలకు నష్టపరిహారం, సమాన వేతనం చట్టాలేవీ అమలు జరగడం లేదని అన్నారు.అసంఘటిత రంగంలో చాలా మంది కి ఫెన్షన్ లేదని చెప్పారు. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, ప్రభుత్వ రంగ సంస్థల వాటాల అమ్మకం పేరుతో ప్రభుత్వ రంగాన్ని నాశనం చేసి సహజ వనరులను, జాతి సంపదను విదేశీ, స్వదేశీ పెట్టుబడుదారులకు ధారాదత్తం చేస్తున్నాయనీ తెలిపారు. దీనివలన ఆర్థక,సార్వభౌమత్వానికి తీవ్ర ముప్పు వాటిల్లుతుందని చెప్పారు.ఈ విధానాలను మార్చుకోమని కేంద్ర ప్రభుత్వంపై కార్మిక సంఘాలు ఒత్తిడి తేవడం లో భాగంగా ఈ సమ్మె చేస్తున్నట్లు తెలిపారు.

# సీఎం సభకు తరలిన నాయకులు



ముఖ్యమంత్రి సభకు బయలుదేరిన గొలుగొండ మండల వైసీపీ నాయకులు


గొలుగొండ : విశాఖ పట్నంలో జరగనున్న ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్‌రెడ్డి బహిరంగ సభకు మండలం నుంచి వైసిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పయనమయ్యారు. విశాఖకు పయనమైన వారిలో గొలుగొండ మండల వైసిపి నాయకులు, పాతమల్లంపేట మాజీ సర్పంచ్ లెక్కల సత్యనారాయణ, ఈశ్వర రావు, పప్పుశెట్టిపాలెం నాయకులు మాకిరెడ్డి నూక రాజు, వరహాల బాబు, అమ్మపేట నాయకులు పాలిపత్తి గోవింద తదితర కార్యకర్తలు అధిక సంఖ్యలో బయలుదేరి వెళ్లారు.

# సీఎం జగన్‌కు స్వాగతం



అచ్యుతాపురం : విశాఖ పర్యటనలో సీఎం జగన్ మోహన్ రెడ్డి కి స్వాగతం చెప్పేందుకు యలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే యు వి రమణమూర్తి రాజు ఆధ్వర్యంలో పూడిమడక వైసిపి నాయకులు , కార్యకర్తలు అధిక సంఖ్యలో శనివారం తరలివెళ్లారు. విశాఖ వెళ్లినవారిలో చేపల వెంకటరమణ, వాసుపల్లి శ్రీనివాసరావు, పోలవరపు పారునాయుడు, సూరాడ ధనరాజు తదితరులు ఉన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పంపిణీ



చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే గణేష్

నర్సీపట్నం : నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలోని సుబ్బారాయుడుపాలెం గ్రామానికి చెందిన గుర్రుర్తి సునీతకు గైనిక్ ఆపరేషన్ నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరు అయిన రూ.65వేల చెక్కును శుక్రవారం పెదబొడ్డేపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్‌గణేష్ అందజేశారు.

ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# మూడు రాజధానులను స్వాగతిస్తున్నాం



నరసాపురం: మూడు రాజధానుల ప్రతిపాదనపై అధికారికంగా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని, జనవరి 20న అసెంబ్లీలో చర్చించిన తర్వాతే నిర్ణయం ఉంటుందని ఎంపీ కనుమూరి రఘురామ కృష్ణంరాజు అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సరైన నిర్ణయం తీసుకుంటారన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

ఒకవేళ అధికార వికేంద్రీకరణలో భాగంగా మూడు రాజధానులు ఏర్పడినా అమరావతికి భూములు ఇచ్చిన రైతులకు నష్టం జరగకుండా ప్రభుత్వం ఆదుకుంటుందని ఆయన చెప్పారు. పశ్చిమగోదావరి జిల్లా మండలం కొప్పర్రు గ్రామంలో రూ.1.20 కోట్లతో నిర్మించే డ్రైన్ నిర్మాణ పనులకు శనివారం ఎమ్మెల్యే ముదునూరి ప్రసాద్ రాజుతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు.

స్వాగతిస్తున్నా: కోటగిరి శ్రీధర్

మూడు రాజధానుల ప్రతిపాదనను స్వాగతిస్తున్నట్టు ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్ ప్రకటించారు. జంగారెడ్డిగూడెంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. అభివృద్ధి అనేది ఒక వర్గానికో, ప్రాంతానికో పరిమితం కాకూడదని అన్నారు. రూ.300 కోట్లతో కొల్లేరు ప్రాంతంలో రెగ్యులేటర్స్, 40 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న భద్రాచలం-కొవ్వూరు రైల్వేలైన్ ప్రతిపాదనలను ముందుకు తీసుకువెళ్లే యోచనలో ఉన్నట్టు చెప్పారు. పామాయిల్ రైతులకు గిట్టుబాటు ధర కోసం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నట్టు వెల్లడించారు.

# గోవాడ షుగర్స్ వద్ద 8వ రోజుకు చేరిన కొత్త కాంట్రాక్టు కార్మికుల నిరసనలు

### - దీక్షలకు టీడీపీ, వైసీపీ నాయకుల మద్దతు

### - తక్షణం న్యాయం చేయాలని కోరుతున్న కార్మికులు



కొత్త కాంట్రాక్టు కార్మికులకు మద్దత్తు తెలుపుతున్న షుగర్ ఫ్యాక్టరీ మాజీ ఛైర్మన్ గూనూరు మళ్ళు నాయుడు, జనసేనా నాయకులు జెర్రిపోతుల నానాజీ

చోడవరం : తమను విధులలోకి తీసుకోవాలంటూ గోవాడ షుగర్ ఫ్యాక్టరీ గేటు వద్ద కొత్తకాంట్రాక్టు కార్మికులు చేపడుతున్న నిరసన దీక్ష శనివారంతో 8వ రోజుకు చేరుకుంది. నిరసన చేపడుతున్న కాంట్రాక్టు కార్మికులకు టీడీపీ నాయకులు, షుగర్ ఫ్యాక్టరీ మాజీ ఛైర్మన్ గూనూరు మళ్ళు నాయుడు,గోవాడ మాజీ సర్పంచ్ ఏడువాక లక్ష్మణ కుమార్, ఏడువాక ఆనంద్, అంభేరుపురం టీడీపీ నాయకులు వేగి ముత్యాలనాయుడుతో పాటు స్థానిక వై.సి.పీ సీనియర్ నాయకులు అల్లం రామ అప్పారావు, చోడవరం జనసేనాపార్టీ నాయకులు జెర్రిపోతుల నానాజీ నిరసన శిభిరం వద్దకు వచ్చి కార్మికులకు మద్దత్తు తెలిపారు. గత 4,5 ఏళ్ళుగా ఫ్యాక్టరీని నమ్ముకుని పనిచేస్తున్న కొత్త కాంట్రాక్టు కార్మికులను విధులలోకి తీసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు. షుగర్ ఫ్యాక్టరీ వర్కర్సు గుర్తింపు యూనియన్ నాయకులు శరగడం రామునాయుడు తదితరులు కార్మికులకు మద్దత్తుగా నిలిచారు. కార్మికులను విధులలోకి తీసుకోకపోవడం వలన కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాయని, యాజమాన్యం, ప్రభుత్వ పెద్దలు స్పందించి కార్మికులకు న్యాయం చేయాలని యూనియన్ నాయకులు రామునాయుడు కోరారు.

# ఆ దాడికి టీడీపీ బాధ్యత వహించాలి : అంబటి

అమరావతి : భావితరాలకు మంచి జరగాలనే ఆలోచనతోనే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అంబటి రాంబాబు అన్నారు. తెలుగు భాషపై టీడీపీ నాయకులకే ప్రేమ ఉన్నట్టు మాట్లాడుతున్నారని విమర్శించారు. శనివారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలుగు భాష తల్లిలాంటిదని తమ ప్రభుత్వం ఎప్పుడూ గౌరవిస్తుందని స్పష్టం చేశారు. శుక్రవారం విజయవాడలో జరిగిన ఓ సమావేశంలో ప్రభుత్వంపై కొందరు మాట్లాడిన తీరు అభ్యంతరకరంగా ఉందని, వారి వ్యాఖ్యలను తప్పుపట్టారు.

తెలుగు భాషను విస్మరిస్తున్నారంటూ కొందరు కక్షపూరితంగా దుష్ప్రచారం చేస్తున్నారని అంబటి మండిపడ్డారు. ప్రస్తుతం ఉన్న పోటీ ప్రపంచంలో ఎదగాలంటే ఇంగ్లీష్ తప్పనిసరి అని చెప్పుకొచ్చారు. ఇంగ్లీష్ మీడియంను వ్యతిరేకిస్తున్న వారు వారి పిల్లలను ఏ మీడియంలో చదివించారో చెప్పాలని డిమాండ్ చేశారు. వచ్చే ఏడాది నుంచి ప్రభుత్వం పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంను ఖచ్చితంగా ప్రవేశపెడుతామని అంబటి స్పష్టం చేశారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం ఏం చేసినా కొన్ని పత్రికలు అసత్య ప్రచారం చేస్తున్నాయని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మరోవైపు మీడియా ప్రతినిధులపైన దాడిని అంబటి తీవ్రంగా ఖండించారు. వారిపై దాడి చేసింది రైతులు కాదని, విధ్వంసాలు సృష్టించాలని ప్రయత్నిస్తున్న కొన్ని శక్తులు ఈ ఘటనకు పాల్పడ్డాయని అనుమానం వ్యక్తం చేశారు. జర్నలిస్ట్‌పై దాడికి టీడీపీ నేతల బాధ్యత వహించాలని అంబటి అన్నారు.

# కార్మికహక్కుల పరిరక్షణకు జనవరి 8 సమ్మెను జయప్రదం చేయండి




విశాఖ సిటీః కార్మికహక్కులు, ప్రభుత్వరంగ సంస్థల పరిరక్షణ కొరకు జనవరి 8న జరుగుతున్న అఖిల భారత సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.నరసింగరావు పిలుపునిచ్చారు. జనవరి 8 సమ్మె జయప్రదానికై శ్రీకాకుళంలో ప్రారంభమైన ప్రచారజాతా శనివారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్దకు చేరుకుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అఖిలపక్ష కార్మికసంఘాల బహిరంగసభలో ఆయన మాట్లాడుతూ నరేంద్రమోడీ రెండవసారి అధికారంలోకి వచ్చిన తరువాత కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తోందని దానిలో భాగంగానే కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను మార్పుచేసిందన్నారు. రైల్వే, డిఫెన్స్, విమర్శించారు. "విశాఖ ఉక్కు-ఆంధ్రులహక్కు" అని పోరాడి సాధించుకున్న విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను "పోస్కో" కంపెనీకి కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తోందన్నారు. దీనికి వ్యతిరేకంగా జనవరి 8న "గాజువాక బంద్" జరుగుతుందని పేర్కొన్నారు.

ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు పడాల రమణ మాట్లాడుతూ అసంఘటితరంగంలో పనిచేస్తున్న కార్మికులకు కనీసవేతనం 21వేలు రూపాయలు చెల్లించాలని, ఉద్యోగభద్రత కల్పించాలని, పిఎఫ్, ఇఎస్ఐ, పెన్షన్‌తో కూడిన సమగ్రచట్టం చేయాలని కోరారు.

ఐఎన్‌టియుసి నాయకులు నాగభూషణం మాట్లాడుతూ కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని, ఫిక్స్‌డ్‌టెర్మ్ ఎంప్లాయిమెంట్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేసారు.

ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాజ్యాంగం ఈ దేశంలో ఉన్న ప్రతి పౌరునికి జీవించే హక్కు కల్పించిందని మోడీ ప్రభుత్వం దానిని విఘాతం కలిగిస్తుందన్నారు.

సిఐటియు నగర ప్రధానకార్యదర్శి ఎం.జగ్గునాయుడు మాట్లాడుతూ జనవరి 8 సమ్మె జయప్రదానికై రాష్ట్రవ్యాప్తంగా రెండు ప్రచారజాతాలు జరుగుతున్నాయని, అన్నారు. జనవరి 8న కార్మికులందరూ సమ్మెచేసి నరేంద్ర మోడీ విధానాలకు నిరసనగా ప్రదర్శనలు చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సభకు సిఐటియు, ఎఐటియుసి నాయకులు ఆర్.కె.ఎస్.వి. కుమార్, జి. వామన మూర్తి అధ్యక్షత వహించారు. ఈ సభలో ఎఐఎఫ్‌టియు నాయకులు గణేష్‌పాండ, సిఐటియు నాయకులు బి.జగన్, కె.ఎం.కుమారమంగళం, పి.మణి, డి.అప్పలరాజు, ఎం.ప్రసాద్, ఎఐటియుసి నాయకులు కొండలరావు, బిసిహెచ్.మసేన్, బి.వెంకటరావు, ఎస్.కె.రెహ్మాన్, ఎం.మన్మదరావు, ఐఎఫ్‌టియు నాయకులు మల్లన్న, లక్ష్మణరావు తదితరులతో పాటు వివిధ యూనియన్లకు, రంగాలకు చెందిన నాయకులు ఎం.సుబ్బారావు, వై.రాజు, వి.నరేంద్రకుమార్, వి.కృష్ణారావు, డి.అప్పలరాజు, పి.పైడిరాజు, పెంటారావు, ఓ.అప్పారావు, సత్యఅంజనేయ, పడాల గోవింద్‌తో పాటు పెదసంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# చెక్‌పాయింట్ వద్ద పేలుడు.. 76 మంది మృతి



మొగదిషు: సొమాలియా రాజధాని మొగదిషులో శనివారం ఉదయం భారీ పేలుడు సంభవించింది. ఆ ఘటనలో 76 మంది మృతి చెందారు. నగరానికి చెందిన ఓ చెక్ పాయింట్ వద్ద ఉన్న కలెక్షన్ సెంటర్ సమీపంలో ఈ శక్తివంతమైన పేలుడు జరిగింది. ఈ ఘటన పట్ల ఇప్పటి వరకు ఏ ఉగ్ర సంస్థ ఎటువంటి ప్రకటన చేయలేదు. సొమాలియాలో సాధారణంగా ఆల్‌ఖయిదా అనుబంధ సంస్థ అల్ షబాబ్ తరుచూ ప్రభుత్వ ఆస్తులపై దాడులు చేస్తూనే ఉంటుంది. పేలుడు జరిగిన ప్రదేశం నుంచి సుమారు 76 మంది మృతదేహాలను వెలికితీసినట్లు ఆమిన్ అంబులెన్స్ డైరక్టర్ అబ్దుల్‌కాదిర్ అదన్ తెలిపారు. ఇంకా పదుల సంఖ్యలో జనం గాయపడ్డారు. మృతిచెందినవారిలో విద్యార్థులు, పోలీసు ఆఫీసర్లు ఉన్నారు.

# మన విమర్శకులు మన దగ్గరే ఉండాలి

న్యూఢిల్లీ : మన విమర్శకులను మన దగ్గరే ఉంచుకోవాలని మన సంస్కృతి మనకు నేర్పుతోందని ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. తన ప్రభుత్వంపై బీజేపీ విడుదల చేసిన అభియోగపత్రంపై ఆయన ఘాటుగా స్పందించారు. మన విమర్శకులు మనకు మిత్రులు అని 15వ శతాబ్దం నాటి కబీర్ దాసు చెప్పిన సంగతి తెలిసిందే. ఆయన రచనలు హిందూ భక్తి ఉద్యమాన్ని ప్రభావితం చేశాయి. ఆయన రచనలు సిక్కుల పవిత్ర గ్రంథం గురు గ్రంథ్ సాహిబ్‌లో కూడా కనిపిస్తాయి. కబీర్ దాసు చెప్పిన మాటలతో కేజ్రీవాల్ శనివారం ఓ ట్వీట్ చేశారు.

# అఖిల భారత పోటీలకు గీతం టెన్నిస్ జట్టు



సాగర్‌నగర్ః జనవరి 01 నుంచి 04వ తేది వరకు గ్వాలియర్ లోని ఐటిఎమ్ విశ్వవిద్యాలయంలో జరగనున్న అఖిల భారత అంతర్ విశ్వవిద్యాలయ టెన్నిస్ (మహిళల) పోటీలలో పాల్గొనే గీతం విశ్వవిద్యాలయం జట్టు ఎంపికైనట్లు గీతం స్పోర్ట్సు బోర్డు కార్యదర్శి డాక్టర్ కె.రామకృష్ణారావు తెలిపారు.జట్టు కెప్టెన్‌గా ఎమ్.అలేఖ్య వ్యవహరిస్తారని ఆర్.భవ్య, శ్రావ్య, కె.సుగుణ నాయుడు సభ్యులుగా ఉంటారని ఆయన పేర్కొన్నారు. జట్టు మేనేజర్‌గా స్పోర్ట్సు బోర్డు కార్యదర్శి డాక్టర్ కె.రామకృష్ణారావు వ్యవహరిస్తారని తెలిపారు.

# టిస్యూకల్చర్‌పై గీతంలో 13 రాష్ట్రాల అధ్యాపకులకు శిక్షణ

సాగర్‌నగర్ః దేశంలో అంతరించిపోతున్న అరుదైన ఎర్రచందనం చెట్లను సంరక్షించుకోవటంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం ఆదేశాల మేరకు 13 రాష్ట్రాలకు చెందిన కేంద్రీయ విద్యాలయ అధ్యాపకులకు టిస్యూ కల్చర్‌పై ఈ నెల 29వ తేదీన శిక్షణ కార్యక్రమాన్ని గీతం విశ్వవిద్యాలయంలో నిర్వహించనున్నారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ బయోటెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో సైంటిఫిక్ సోషల్ రెస్పాన్సిబిలిటీ విధానంలో భాగంగా ఈ శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు కార్యక్రమ కో-ఆర్డినేటర్ డాక్టర్ నసీమ్ అక్తర్ తెలిపారు. బయోటెక్నాలజీ పరిజ్ఞానంతో ప్లాంట్ టిస్యూ కల్చర్‌లో ఇటీవల వస్తున్న మార్పులను వివరించడంతో పాటు విద్యార్థులకు మరింత సమర్థంగా బోధన చేసేలా 13 రాష్ట్రాల కేంద్రీయ విద్యాలయాలకు చెందిన పి.జి. అద్యాపకులకు అవగాహన కలిగిస్తామన్నారు.

### 31న జెనెటిక్ ఇంజనీరింగ్‌పై వర్క్‌షాప్

జెనెటిక్ ఇంజనీరింగ్‌లో నూతన పరిజ్ఞానంపై డిసెంబర్ 31వ తేదీన 13 రాష్ట్రాల కేంద్రీయ విద్యాలయ అద్యాపకులకు వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు గీతం బయోటెక్నాలజీ పరిశోధకుడు డాక్టర్ కె.వి.చైతన్య తెలిపారు. కేంద్రీయ విద్యాలయ సంఘం విజ్ఞాప్తి మేరకు జీవశాస్త్రం బోధించే కేంద్రీయ విద్యాలయ అద్యాపకులకు బయోరియాక్టర్‌లు, డిఎన్ఎ ఫింగర్ ప్రింటింగ్, ఫోరోసిస్, పిసిఆర్ వంటి పరిశోధన ఉపకరణాల ఆధారంగా జీవశాస్త్రాన్ని ఏ విధంగా బోధించాలో వర్క్‌షాప్‌లో తెలియజేస్తామన్నారు.

# గౌరీ పరమేశ్వరులను దర్శించుకున్న ప్రముఖులు



అనకాపల్లిః పట్టణంలో ప్రసిద్ధి గాంచిన విజయరామరాజుపేట గౌరీ పరమేశ్వరుల ఉత్సవం శనివారం ఘనంగా జరిగింది. పెద్ద ఎత్తున భక్తులు హాజరై గౌరీ పరమేశ్వరులను దర్శించుకున్నారు.

ఈసందర్భంగా ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. ప్రముఖ పారిశ్రామిక వేత్త పిళ్లా వెంకట రమణ బాబు, ఎంపీ డాక్టర్ సత్యవతి, ఎమ్మెల్యే అమర్‌నాథ్ , ఎమ్మెల్సీ బుద్ద నాగ జగదీష్, దాడి రత్నాకర్, గౌరీ పరమేశ్వరులను దర్శించుకున్నారు. ఈసందర్భంగా వారికి నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి. అనంతరం దుశ్సాలువాతో సత్కరించి తీర్ధ ప్రసాదాలు అందజేసారు. ఈసందర్భంగా ఆలయ రోడ్లన్నీ విద్యుత్ దీపాలతో అలంకరించిన తీరు అందరినీ ఆకట్టుకుంది. రాత్రికి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.



# ఆదివాసులకు కల్పించవలసిన సేవలను మెరుగుపరచండి

## నేషనల్ యస్.టి కమిషన్ ఛైర్మన్ డా.నంద్‌కుమార్ సాయి




విశాఖ సిటీః విశాఖ ఏజెన్సీలోను గిరిజనులు, ఆదివాసులకు కల్పించవలసిన సదుపాయాలను, మౌళిక వసతులను మరింత మెరుగుపరచాలని నేషనల్ యస్.టి కమిషన్ ఛైర్మన్ డా.నంద్‌కుమార్ సాయి అన్నారు. విశాఖ జివియంసి సమావేశ మందిరంలో శనివారం జిల్లాకలెక్టరు, ఐటిడిఎ పి.ఓ, గ్రేటర్ కమిషనర్, ప్రజాప్రతినిధులతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా విశాఖ ఏజెన్సీలో గిరిజనుల కోసం కల్పిస్తున్న సదుపాయాలపై ఐటిడిఏ పిఓ బాలాజీ కమిషన్ ఛైర్మన్‌కు వివరించారు. విశాఖలో 56% గిరిజన ప్రాంతం కలిగిఉందని 6 లక్షల జనాభా ఉన్నారన్నారు. గతంలోని మలేరియావ్యాధి తీవ్రత కంటే ఈ ఏడాది 44 శాతం తగ్గు ముఖం పట్టిందన్నారు. అదేవిధంగా గిరి జనులకు ఆర్ ఎఫ్ ఆర్ చట్టం క్రింద 38,112 మందికి ఇళ్ళపట్టాలను జారీ చేశామన్నారు. అనంతరం కమిషన్ ఛైర్మన్ మాట్లాడు తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజ నుల కోసం అందిస్తున్న సంక్షేమ పథకాలను పూర్తి స్ధాయిలో అర్హులకు అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాడేరు ఎమ్‌సిఎ భాగ్యలక్ష్మి, కలెక్టరు వి.వినయ్‌చంద్, జిసిసి ఎమ్.డి శోభా, జాయింట్ కలెక్టరు శివశంకర్, జివియంసి కమిషనర్ డా.జి.సృజన, పోలీస్ కమిషనర్ ఆర్.కె.మీనా, ఎస్.టి కమిషన్ డైరక్టరు డా.లలిత్ లట్టా, ఎస్.సి కార్పొరేషన్ ఇ.డి, జిల్లా ఉపాధికల్పనాధికారి సహా పలు గిరిజన శాఖల అధికారులు పాల్గొన్నారు. ముందుగా కమిషన్ ఛైర్మన్ పలు సంఘాల నుంచి వినతులను స్వీకరించారు.

# అప్పారావు మాస్టార్ సేవలు మరువలేనివి



అనకాపల్లిః దొడ్డి అప్పారావు మాస్టర్ సేవలు మరువలేనివని అనకాపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ పార్లమెంటు పరిశీలకులు దాడి రత్నాకర్ అన్నారు. స్థానిక ప్రశాంతినికేతన్ హైస్కూల్ వద్ద స్వర్గీయ దొడ్డి అప్పారావు 68 వ జయంతి వేడుకలు శనివారం నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిధిగా పాల్గొన్న రత్నాకర్ ముందుగా దొడ్డి అప్పారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర క్రీడారంగంలో అనకాపల్లికి ప్రత్యేక స్ధానం తీసుకువచ్చిన ఘనత ఆయనకు దక్కుతుందన్నారు. కబాడీ, వాలీబాల్, ఖోఖో వంటి క్రీడలను నిత్యం నిర్వహిస్తూ క్రీడాకారులకు స్ఫూర్తిని కలిగించేవారన్నారు. అనంతరం పేదలకు బియ్యం, దుప్పట్లు, చీరలు రత్నాకర్ చేతుల మీదుగా పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ కరస్పాండెంట్ దొడ్డి శ్రీనివాసరరావు, చంద్రశేఖర్, దొడ్డి రమణ ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# అనధికార కట్టడాలపై చర్యలు

శ్రీకాకుళం: అనధికార కట్టడాలపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు జె.నివాస్ పేర్కొన్నారు. శనివారం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సాధారణ నిధులు, 14వ ఆర్థిక నిధులు, కుళాయి కనెక్షన్ల మంజూరు, ఇంజనీరింగ్ పనులు, చెత్త సేకరణ తదితర అంశాలపై సమీక్షించారు. 2016 వ సంవత్సరం నుండి బిల్డింగ్ ప్లాన్స్ ను పరిశీలన చేయాలన్నారు. అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీలు, ప్లానింగ్ సెక్రటరీలు సంయుక్తంగా వారి వారి ప్రాంతాలలో పరిశీలన చేయాలన్నారు. సెక్రటేరియట్ అధికారులతో సమావేశాన్ని నిర్వహించి వారికి లక్ష్యాలను నిర్దేశించాలన్నారు. అన్ని పనులను కమీషనరు పర్యవేక్షణ చేయాలని తెలిపారు. అర్బన్ ప్రాంతాలలోని పార్కులలో పచ్చదనాన్ని పెంపొందించే చర్యలు చేపట్టాలన్నారు.

వాటర్ ఫిల్టర్ ప్రాజెక్ట్ కు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలన్నారు. కుక్కలు, పందుల మాసివ్ ప్రోగ్రామ్ ను నిర్వహించాలని తెలిపారు. బయోగ్యాస్ ప్లాంట్ ను పరిశీలన చేయనున్నట్లు తెలిపారు. తడి చెత్త, పొడి చెత్త నిర్వహణను సమగ్రంగా నిర్వహించాలని తెలిపారు. నిర్ణీత సమయాలను సేనిటేషన్ సెక్రటరీలకు నిర్దేశించాలని తెలిపారు.

# ట్రిపుల్ తలాక్ బాధితులకు ఆర్థిక చేయూత!

లక్నో: ట్రిపుల్ తలాక్ బాధితులు పునరావాసం పొందే వరకు ఆర్థిక సహాయం చేసేందుకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ముందు కొచ్చింది. ఈ మేరకు యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ శుక్రవారం ప్రకటించారు. ట్రిపుల్ తలాక్ బాధితులతో పాటు భర్త నుంచి విడాకులు పొందిన అన్ని మతాలు, వర్గాలకు చెందిన మహిళా బాధితులు వార్షిక సహాయం కింద ఏడాదికి రూ. ఆరు వేలు పొందనున్నారు. ఈ ప్రయోజనాలను బాధితులకు 2020 నుంచి వర్తించడంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉచిత న్యాయ సహాయం కూడా అందేలా సీఎం యోగీ శనివారం ఉత్తర్వులు ఇచ్చారు. యూపీ రాష్ట్ర మహిళలు ఆర్థిక సహాయాన్ని పొందడానికి వీలుగా.. సరళరీతిలో ప్రక్రియను రూపకల్పన చేశారు. సదరు బాధిత మహిళ ఎఫ్ఐఆర్ కాపీతో పాటు కోర్టు కేసుకు సంబంధించిన కాపీని ప్రూఫ్ కింద సమర్పించాల్సి ఉంటుంది. ఈ నిర్ణయంతో సుమారు 5,000 మంది ట్రిపుల్ తలాక్ బాధితులతో సహా దాదాపు 10,000 మంది మహిళలు నేరుగా లబ్ధి పొందనున్నారు.



## అడివివరం కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ నెం. M1878 సింహాచలం

### టెండరు ప్రకటన

అడివివరం సంబంధించిన ఈ దిగువ తెలిపిన పనికి గాను దేవాదాయ వాఖ యందు కాని రాష్ట్ర ప్రభుత్వ శాఖల యందు కాంట్రాక్టరుగా రిజిష్టరు కాబడిన ఈ దిగువ పనికి అర్హత మరియు అనుభవము గల G.O. NO. 94-142 అనుసరించి సీల్డు టెండర్లును కోరబడుచున్నవి.

| వ. నెం. | పని వివరము | సుమారు పని విలువ | ప్రథమ ధరావత్తు | షెడ్యూలు ఖరీదు | సేల్సు ట్యాక్సు చలానా | కాంట్రాక్టు తరగతి | పని పూర్తి చేయు కాలము |
|---|---|---|---|---|---|---|---|
| 1. | కో ఆపరేటివ్ బ్యాంకు నందు మిగిలిన పనులు పూర్తి చేయుట. | 678289.00 | 7000.00 | 1000.00 | 150.00 | 5వ తరగతి | 2 నెలలు |

**నిబంధనలు:**

1. టెండరు షెడ్యూలు కొరకు దరఖాస్తు తే. 29/12/2019 నుండి 04/01/2020 సాయంత్రం 5-00 గం.ల వరకు స్వీకరించబడును.
2. టెండరు షెడ్యూలు తేది 06/01/2020 మరియు 08/01/2020 ఉ. 10 గం.ల నుండి మ. గం. 5.00 వరకు పొందవచ్చును.
3. టెండర్లు తేది 10/01/2020 ఉ. 10 గం.ల నుండి సా. 4 గంటల వరకు స్వీకరించబడును మరియు అదేరోజు సాయంత్రం 4.30లో హాజరు అయిన టెండరుదార్లు సమక్షంలో కాని లేదా వారి అథరైజ్డ్ ఏజెంట్లు సమక్షంలో తెరువబడును.
4. ఇతర వివరములకు ఈ కార్యాలయం నందు సంప్రదించగలరు.

ది అడివివరం కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్



# రావత్ వ్యాఖ్యలపై చర్యలు తీసుకోరా?

న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పౌరసత్వ సవరణ చట్టానికి వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా కొనసాగుతున్న ఆందోళనలను ఉద్దేశించి సైనిక దళాల ప్రధానాధికారి బిపిన్ రావత్ చేసిన వ్యాఖ్యలపై దుమారం రేగుతోంది. కాంగ్రెస్ పార్టీతో సహా ఇతర ప్రతిపక్ష పార్టీలన్నీ కూడా ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఇంతకు ఆయన చేసిన వ్యాఖ్యలు ఏమిటీ ? విపక్షాలు ఎందుకు వ్యతిరేకిస్తున్నాయి? ప్రజలను తప్పుదోవ పట్టించేవారు ఎప్పటికి నాయకులు కాలేరు అని పౌరసత్వ సవరణ చట్టానికి వ్యతిరేకంగా కొనసాగుతున్న ఆందోళనల గురించి రావత్ ఢిల్లీలో వ్యాఖ్యానించారు. మన నగరాల్లో, పట్టణాల్లో ప్రజలు విధ్వంసకాండకు పాల్పడేలా కళాశాలలు, యూనివర్శిటీల విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు. అది ఎప్పటికీ నాయకత్వం అనిపించుకోదు అని కూడా ఆయన విపులీకరించారు. ఈ విధంగా రాజకీయాలకు సంబంధించి ఓ సైనికాధికారి వ్యాఖ్యలు చేయడం సైనిక సర్వీసు నిబంధనలకు పూర్తి విరుద్ధం. సైనిక సర్వీసు నిబంధనల్లోని 21వ నిబంధన ప్రకారం ఓ రాజకీయ పార్టీ నిర్వహించే ఎలాంటి ప్రదర్శనల్లో కూడా సైనికులు పాల్గొనకూడదు. అలాగే ప్రత్యక్షంగాగానీ, పరోక్షంగాగానీ రాజకీయాలకు సంబంధించి ఎలాంటి వ్యాఖ్యలను చేయరాదు. ఈ నిబంధనలను ఉల్లంఘించినందుకు ప్రతిపక్షాలు రావత్‌పై దుమారం రేపుతున్నాయి. ఎప్పుడు సైనిక క్రమశిక్షణ గురించి మాట్లాడుతూ, భారతీయ సైనికుల క్రమశిక్షణ అతి గొప్పదంటూ ప్రశంసించే రావత్ ఈ వ్యాఖ్యలు చేయడం ఏమిటని సామాజిక కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. సైనికులు రాజకీయాల్లో జోక్యం చేసుకోవడం వల్ల పాకిస్తాన్ తరహాలో ప్రజాస్వామ్య వ్యవస్థ కూలిపోయి సైనిక నియంత్రణ పాలన వచ్చే ప్రమాదం ఉంటుందనే ఉద్దేశంతోనే భారత సైనిక సర్వీసు రూల్స్‌లో ఈ నిబంధనను చేర్చారు.

# విజయభాను సంపాదకీయం

## నిరసనల తీవ్రత ఫలితం

పౌరసత్వ సవరణ చట్టానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా చెలరేగిన ఆందోళనల్లో దాదాపు 25 మంది మరణించడం బాధాకరం. నిరసనల తీవ్రత ఎక్కువగా ఉన్న ఉత్తర్రపదేశ్‌లోనే ఇరువై మందికిపైగా మరణించారు. నిరసనల సందర్భంగా విధ్వంసాలు సాగడం ఆందోళనకర పరిణామమే. అయితే ఉత్తర్రపదేశ్‌లోని ఘటనల సందర్భంగా పోలీసుల వ్యాఖ్యలు ఈ ఘటనల పట్ల మరింత కలవరం కలిగిస్తున్నాయి. ఆందోళనల మూలంగా యూపీలోని దాదాపు 21 జిల్లాల్లో అధికారులు ఇంటర్‌నెట్ సేవలను నిలిపివేశారు. 327 మందిపై కేసులు నమోదు కాగా, దాదాపు ఐదు వేల మందిని ముందుస్తు అరెస్టు చేశారు. కాల్పుల్లో మరణించిన వారి వారి దేహాల్లో బుల్లెట్ గాయాలు కనిపిస్తున్నాయి. కానీ తాము కాల్పలేదని పోలీసులు అంటున్నారు. తాము ప్లాస్టిక్ పెల్లెట్లు, రబ్బర్ బుల్లెట్లు మాత్రమే ప్రయోగించామని పోలీసులు చెబుతున్నారు. తమ కాల్పుల్లో ఒకరు మాత్రమే మరణించారని వారు చెప్పడంతో మరి మిగతా వారెట్లా మరణించారనే సందేహం కలుగుతున్నది. 288 పోలీసులు గాయపడ్డారని, వారిలో అరువై రెండు మందికి బుల్లెట్ గాయాలయ్యాయన్నది వారి వాదన. పౌరసత్వ సవరణ చట్టానికి వ్యతిరేకంగా ఢిల్లీతో సహా దేశవ్యాప్తంగా ఆందోళనలు సాగుతున్న నేపథ్యంలో ఉత్తర్రపదేశ్ ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. పలుచోట్ల మహిళలు కూడా నిరసనలకు దిగుతుండటం కూడా గమనించదగిన విషయం. పౌరసత్వ సవరణ చట్టం, జాతీయ పౌరపట్టికల పట్ల మొదట్లోనే విమర్శలు వచ్చినప్పటికీ, దేశవ్యాప్తంగా ఈ స్థాయిలో నిరసనలు వ్యక్తమవుతాయనేది కేంద్ర ప్రభుత్వం ఊహించి ఉండదు.ప్రభుత్వ విధానాలు నచ్చకపోతే నిరసన తెలుపడం ప్రజాస్వామ్య వ్యవస్థలో భాగమే. కానీ ఈ నిరసనల వ్యక్తీకరణ కూడా శాంతియుతంగా సాగాలె. నిరసనలకు దిగినవారే విధ్వంసాలకు పాల్పడకపోవచ్చు. సంఘ విద్రోహశక్తులు ఎప్పు డు ఇటువంటి సందర్భం కోసం కాచుకొని ఉం టాయి. మరోవైపు నిరసనలను తప్పుదారి పట్టించాలనే వారూ ఉంటారు. ఉత్తర్రపదేశ్‌లో విధ్వంసం తీవ్రస్థాయిలో సాగిన నేపథ్యంలో నిరసనలను సాగించేవారు జాగరూకతతో ఉండాలె. తాము నిరసనలను వ్యక్తం చేస్తున్న సందర్భంగా ఎట్టి పరిస్థితుల్లోనూ ఆగ్రహావేశాలకు తావివ్వకూడదు. దీనివల్ల వారు ఆశించిన లక్ష్యం నెరవేర దు. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలను గౌరవించే సంస్కృతి ఉంటుంది. పలు సమూహాలు ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి లేదా తమ వాదనను చాటడానికి, ప్రజాభిప్రాయాన్ని కూడగట్టడానికి ప్రదర్శనలు జరుపడం పరిపాటి. స్వాతంత్ర్యోద్యమంలో కూడా ఉద్యమాన్ని శాం తిబాటలో నడిపించడానికి నాయకత్వం ఎంతో ప్రయాసపడవలసి వచ్చింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా ప్రజాస్వామ్యం అనేక విషమ పరీక్షలను ఎదుర్కొన్నది. అనేక సందర్భాలలో నల్ల చట్టాలకు వ్యతిరేకంగా బీజేపీతో సహా ప్రతిపక్షాలు నిరసనలు తెలిపి ప్రభుత్వ విధానాలను మార్చిన సందర్భాలున్నాయి. ఎమర్జెన్సీ విధించినప్పు డు బీజేపీ అగ్రనాయకులు కూడా నిరసనలు తెలిపి జైలు జీవితం గడిపారు. అందువల్ల నిరసనలు తప్పేమీ కాదని కేంద్ర ప్రభుత్వం కూడా గ్రహించా లె. ఇదే సందర్భంలో హింస, విధ్వంసాలు చెలరేగకుండా జాగ్రత్త పడవలసిన బాధ్యత అన్ని పక్షాలపై ఉంటుంది. ప్రభుత్వం కూడా నిరసనలు తెలిపినవారిపైనే బాధ్యతను తోసివేయకూడదు. ఉత్తర్రపదేశ్‌లో కాల్పులకు సంబంధించి భిన్నవాదనలు వినిపిస్తున్న నేపథ్యంలో దర్యాప్తు జరిపి వాస్తవాలు తేల్చవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుంది ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ భారత దేశ సంస్కృతిని భిన్నత్వంలో ఏకత్వం అంటూ ప్రశంసించారు. పౌర సవరణ చట్టానికి వ్యతిరేకంగా సాగుతున్న నిరసనలను ప్రస్తావిస్తూ, హింస, విధ్వంసాలను తీవ్రంగా ఖండించారు. మోదీని వ్యతిరేకించండి, కానీ ప్రజల ఆస్తులను నాశనం చేయకండి అని ఆయన హితవు చెప్పారు. హక్కులతో పాటు విధులు కూడా ఉంటాయని ఆయన గుర్తుచేశారు. విధ్వంసకారులు తాము చేసేది సబబేనా ఒకసారి ఆత్మవిమర్శ చేసుకోవాలని అంటూ గాయపడిన సామాన్యులు, పోలీసుల మాటేమిటిటని ఆయన ప్రశ్నించారు. ఉత్తర్రపదేశ్‌లో చెలరేగిన విధ్వంసం గురించి ప్రధాని ఆవేదన అర్థం చేసుకోదగినదే. నిరసనలు వ్యక్తం చేసేవారు తమ వాదనలలో బలం ఉందని భావిస్తే ఆ వాదనను ప్రజలకు సమర్థవంతంగా వినిపించాలె. ప్రభుత్వం దిగివచ్చే విధంగా తమ శాంతియుత విధానాల ద్వారా ఒత్తిడి తేవాలె. ప్రజాభిప్రాయాన్ని కూడగట్టడమే నిరసనల ప్రధాన లక్ష్యం కావాలె. ప్రధాని మోదీ కూడా ప్రతిపక్షాలు అధికారకాంక్షతో ఈ విధమైన చర్యలకు పాల్పడుతున్నట్టుగా చిత్రీకరించడం తగదు. నిరసనల ఆంతర్యాన్ని అర్థం చేసుకోవడానికి ప్రయత్నించాలె. ఈశాన్యంలోని బీజేపీ మిత్రపక్షాలు కూడా కేంద్ర విధానాలకు ఎందుకు మద్దతు ఇవ్వలేకపోతున్నాయనేది ఆలోచించాలె.

# మీసేవ సమస్యలను పరిష్కరించాలి

### జై అనకాపల్లి సేన అధ్యక్షుడు కొణతాల సీతారాం



అనకాపల్లి : మీ సేవా నిర్వాహకుల సమస్యల ను తక్షణమే పరిష్కరించాలని జై అనకాపల్లి సేన అధ్యక్షుడు కొణతాల సీతారాం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అనకాపల్లి తహసీల్దార్ కార్యాలయంలో ప్రజలకు అందే సౌకర్యాలు అంతంత మాత్రంగానే ఉన్నాయని, కంచె సేను మేసినట్లుగా ఈ కార్యాలయ తహసీల్దార్ ఏరోజు ప్రజలకు సకాలంలో పనులు చేయడంలేదు అని విమర్శించారు. ప్రజలు పెట్టుకున్న అన్ని అర్జీలను ఆర్‌ఐలు పక్కన పెట్టి వాలకు ఇష్టమైనప్పుడు వాటిని చూసి తహసీల్దార్ వెంటనే వాటిని పరిష్కరించవలసింది పోయి వాటిని రోజుల తరబడి పక్కన పెట్టడం దారుణమన్నారు. అందులో కొన్ని మిస్ అవుతున్నాయి. అద ృష్టం కొద్దీ ఒకటి ఆరా పూర్తి చేసిన సర్టిఫికెట్స్ ని కూడా లబ్దిదారులు పొందలేని పరిస్థితులు నెలకొన్నాయి అని దానికి కారణం మీ సేవ కేంద్రాలు గత 15 రోజులుగా నిలుపుదల చేయడమే అని వాపోయారు. సర్టిఫికేట్స్‌ని ప్రజలు తీసుకులేక ఇబ్బందులు పడుతున్నారు అని ప్రజలు సౌకర్యార్థంను దృష్టలో పెట్టుకొని సచివాలయ సేవలు అందుబాటులోకి వచ్చే వరకు రాష్ట్ర ప్రభుత్వం మీ సేవ సమష్యాలను సత్వరమే పరిత్కరించి, ప్రజలకు మీ సేవ ద్వారా అందే సర్టిఫికెట్స్, ఇతర సేవలను అందే విదంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కొణతాల సీతా రాం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఉద్యాన రైతులకు ఉచితంగా ఎరువులు పంపిణీ



పెద్దాపురం : పెద్దాపురం మండలం, సి.బి.దేవరు గ్రామంలో ఏపీ11ఏటిపి 2019-20 పథకంలో భాగంగా సమగ్ర పోషక యాజమాన్య పథకం ఐఎన్ఎంలో ఉద్యాన రైతులకు వివిఎం, ఏజెడ్ఓ స్ప్రిల్లమ్, నత్రజని ఫిక్సింగ్ బాక్టీరియా 13-0-45, 19-19-19, ఆగ్రోమిన్ మొదలైన ఎరువులు పూర్తి ఉచితంగా పంపిణీ చేయుట జరిగింది. తదుపరి వీటిని రైతులు ఎలా ఉపయోగించుకోవాలో ఉద్యాన అధికారిణి ఎన్.సుజాత వివరించారు.

రైతులకు మామిడితోటలలో ఈ సమయంలో 10గ్రా కెఎన్ఓ3 ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయుట వల్ల ఇంకా పూత సరిగ్గా రాని తోటలలో పూత వస్తుంది. వచ్చిన పూతపై పురుగులు ఆశించి రసం పీల్చి పూత రాలిపోకుండా వేపనూనె, క్లోరిఫైరిపాస్ 5గ్రా/5ఎంఎల్ లీటరు నీటిని కలిపి పిచికారీ చేయాలి. మొక్క కాండంపై కూడా పురుగుల మందులు పిచికారీ చేయడం వల్ల నిద్రావస్థలో ఉన్న పిల్ల పురుగులు, గుడ్లు నాశనం అవుతాయి. ఉద్యాన పంటలలో నవంబర్ నుండి ఫిబ్రవరి వరకు రూగోజ్ తెల్లదోమ ఎక్కువగా వ్యాప్తి చెందుతుంది. కావున 15రోజులకు ఒకసారి వేపనూనె లేదా ఇసారియా ద్రావణం 5ఎంఎల్/లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. పసుపు రంగు పాలిథీన్ షీట్లు చెట్లకు మధ్యలో కట్టి, ఆముదం రాయుట వల్ల తల్లిపురుగులు షీట్లకు అంటుకుని చచ్చిపోతాయి.

ఈ కార్యక్రమంలో ఉద్యాన విహెచ్ఎలు యుడిఎం మల్లిక, పి.వి.సు ఎం.సత్తిబాబు, పెద్ద ఎత్తున రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఏయూలో ఎస్టీలకు సముచిత స్థానం

### - దేశ ప్రగతికి పాటుపడండి - జాతీయ ఎస్టీ కమిషన్ చైర్మన్ నంద కుమార్ సాయి



ఆంధ్రాయ యూనివర్శిటీ : ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఎస్టీలకు సముచిత స్థానం కల్పించడం పట్ల జాతీయ ఎస్టీ కమీషన్ చైర్మన్ నంద కుమార్ సాయి సంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం మద్యాహ్నం ఏయూ అధికారులు, ఎస్టీ ఉద్యోగులతో ఆయన సమావేశమయ్యారు. ముందుగా వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మర్యాద పూర్వంగా చైర్మన్ నందకుమార్ సాయిని సత్కరించారు. వర్సిటీలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పాలనా పరమైన పదవుల్లో ఎస్టీలకు అందిస్తున్న ప్రాతినిధ్యాన్ని వివరించారు. అనంతరం ఎస్టీ ఉద్యోగులతో కమీషన్ చైర్మన్ సమావేశమై వారి వినతులను స్వీకరించారు. వర్సిటీలో బోధన, బోధనేరత సిబ్బంది విభిన్న పాలనా పరమైన పదవుల్లో ఉండటం పట్ల చైర్మన్ ఆనందం వ్యక్తం చేశారు. ఎస్టీల అభ్యున్నతికి వర్సిటీ చిత్తశుద్దితో పని చేస్తోందని అన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులును ఉద్దేశించి చైర్మన్ మాట్లాడారు. భరత మాతకు నూతన శక్తిని అందించే దిశగా పనిచేయాలని పిలుపునిచ్చారు. దేశ ప్రగతికి పాటు పడాలని సూచించారు. సమాజ కళ్యాణం కోసం సమిష్టిగా కలసి నడవాలన్నారు. ఎస్టీలకు అందిస్తున్న స్కాలర్‌షిప్‌ల సంఖ్య పెంపు, ఫెలోషిప్‌ల సంఖ్యను పెంపుదల చేయడానికి అదనపు నిధునలు కేటాయిం చడానికి కృషిచేస్తామన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, సమన్వయకర్త ఆచ్యా జిసుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సమయం (కవి సమయం)

### మఱ్ఱిచెట్టు

ఊడలు నాటే మఱ్ఱిచెట్టులా!
ఎంతో ఘన చరిత్రగలది
కాంగ్రెస్‌పార్టీ
మహావృక్షంలా - వృక్షరాజు ఐ ఉంది
ఈ వృక్ష రాజుకు - చాపక్రింద నీరులా చేరి
అనతికాలంలో ప్రాంతీయ పార్టీలుగా వెలసిల్లే
రెండు నాలుకలతో మాట్లాడే నాగుపాములు
వాడి మీద, వీడు
వీడు మీద వాడు చాడీలు చెప్పుకొనే
దీపావళి టపాస్‌కాయలు
ఒక్కొక్క రాష్ట్రానికి
ఒక్కొక్క కళియుగరావణాసుడు గానో!
నరకాసురుడుగానో! తయారై
కాంగ్రెస్ ప్రగతిని - సుస్థిర స్థానాన్ని
భూస్థాపితం చెయ్యాలని చూస్తున్న
చీడపురుగులు
రాష్ట్రాన్ని - రంపపు కోతకోసి
మధ్య తరగతి కుటుంబీకులను
పీడించే - చండాలులు
వీరి మాటలు - చేష్టలు
విన్నా - కన్నా - చెడుగ ప్రవర్తించినా!
ప్రజాభిష్టంపై - భూస్థాపితం తథ్యం
ఈ సంక్షోభానికి కారకులెవ్వరు?
ఆ వెన్నుపోటు దారులెవ్వరు?
ఈ మధ్య తరగతి కుటుంబీకులను
ఆదుకున్న దెవ్వరు?
నువ్వేగదా! మఱ్రివిత్తువై ఇంతింతై
అంతై మఱ్రిచెట్టువై
నీ ఊడలు పెకిలించే నరకాసురులను
పధజర్పిన నాడే - నీ స్థానం - సుస్థిరం

రచయిత
యల్.సిద్ధూ

## పంచాంగం

మాసం : పుష్య; తిథి: తదియ ఉ.11.33; శ్రవణం రా.8.23; రా.వ.12.42ల 2.25.

ఆదివారం 29 -12 -2019

**a మేషం** : ఇతరులకు వాహనం ఇవ్వడంవల్ల ఇబ్బందులను ఎదుర్కుంటారు. వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు తొలగిపోతాయి. వస్త్ర, బంగారం, వెండి ఫ్యాన్సీ వ్యాపారాల్లో పోటీతత్వం అధికంగా ఉంటుంది. ఉద్యోగరీత్యా దూర ప్రయాణాలు చేయవలసివస్తుంది. కోర్టు వ్యవహారాల్లో ప్లీడరు ఒత్తిడి, చికాకులను ఎదుర్కొంటారు. గృహ నిర్మాణానికి సంబంధించిన ప్లానుకు ఆమోదం లభిస్తుంది.

**b వృషభం** : ఉద్యోగస్తులు, రాజకీయనాయకులు సభలు, సమావేశాలలో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు. కానివేళలో ఇతరుల రాక ఇబ్బంది కలిగిస్తుంది. డాక్టర్లు శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు. ప్రముఖులతో పరిచయాలు వ్యాపకాలు అధికమవుతాయి. మిత్రులతో కలిసి షాపింగ్ చేస్తారు.

**c మిథునం** : ఉపాధ్యాయులకు విద్యార్థుల వల్ల సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది జాగ్రత్త వహించండి. స్త్రీలకు అయిన వారి రాక సంతోషం కలిగిస్తుంది. సిమెంటు, కలప, ఐరన్, ఇటుక, ఇసుక వ్యాపారులకు కలిసిరాగలదు. బ్యాంకు రుణాలు తీర్చడంతో పాటు కొంత రుణం తీసుకుంటారు. బంధువుల మధ్య సయోధ్య లోపిస్తుంది

**d కర్కాటకం** : ఆర్థిక లావాదేవీలు, కుటుంబ సమస్యలు సమర్థంగా పరిష్కరిస్తారు. ఉద్యోగస్తులకు అధికారుల తీరు నిరుత్సాహం కలిగిస్తుంది. ఒక అవసరానికి ఉంచిన ధనం మరో ఖర్చుకు వినియోగించవలసి వస్తుంది. స్త్రీలు తేలికగా మోసపోయే ఆస్కారం కలదు. కాంట్రాక్టర్లకు, బిల్డర్లకు ఒత్తిడి, పనివారలతో చికాకులు తప్పవు..

**e సింహం** : స్త్రీలతో సంభాషించేటపుడు సంయమనం పాటించండి. ప్రయా ణాల్లో అధిక శ్రమ ఎదుర్కొనక తప్పదు. ప్లీడర్లకు, ప్లీడర్ గుమస్తాలకు వృత్తిపరమైన చికాకులు తప్పవు.

**f కన్య** : స్త్రీలతో సంభాషించేటపుడు సంయమనం పాటించండి. ప్రయాణాల్లో అధిక శ్రమ ఎదుర్కొనక తప్పదు. ప్లీడర్లకు, ప్లీడర్ గుమస్తాలకు వృత్తిపరమైన చికాకులు తప్పవు. పోస్టల్, ఎల్.ఐ.సి, ఏజెంట్లకు పురోభివృద్ధి. వ్యవసాయ, తోటల రంగాల వారికి నూతన ఆలోచనలు స్ఫురిస్తాయి. ఖర్చులు అధికమవుతాయి.

**g తుల** : స్త్రీలతో కలహములు, అన్ని కార్యముల యందు విఘ్నవ ులు ఎదుర్కొంటారు. కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటి పైనే శ్రద్ధ వహించండి. పత్రికా సిబ్బందికి వార్తల ప్రచురణలో పునరాలోచన మంచిది. ఏ వ్యక్తికీ అతి చనువు ఇవ్వటం మంచిది కాదు. రుణాలు, పెట్టుబడుల కోసం ప్రయత్నిస్తారు.

**h వృశ్చికం** : కుటుంబ అవసరాలకు, మీ సంతానం కోసం ఫీజులు, బిల్లులవు చెల్లిస్తారు. వృత్తుల్లో వారికి గుర్తింపు లభిస్తుంది. ముక్కుసూటిగా పోయే మీ తీరు ఇబ్బందులకు దారితీస్తుంది. ప్రింటింగ్, స్టేషనరీ రంగంలోని వారికి పనివారలతో చికాకులను ఎదుర్కుంటారు.

**i ధనుస్సు** : ప్రింటింగ్ రంగాల వారికి బకాయిల వసూళ్ళలో శ్రమాధిక్యత, ప్రయాసలు తప్పవు. బంధువులకు పెద్దమొత్తంలో ధనసహాయం చేయునపుడు పునరాలోచన అవసరం. దైవ కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**j మకరం** : ఉపాధ్యాయులకు నూతన వాతావరణం, పరిస్థితులు ఆందోళన కలిగిస్తాయి. సంఘంలో పలుకుబడి గల వ్యక్తుల సహకారంతో మీ పనులు సాను కూలమవుతాయి. ఒంటెత్తు పోకడ మంచిది కాదని గమనించండి.యాదృచ్ఛికంగా ఒక పుణ్యక్షేత్రం సందర్శిస్తారు.

**k కుంభం** : స్త్రీలు చీటికి, మాటికి అసహనం, చికాకులు అధికమవుతాయి. అయిన వారిని, ఆప్తులనువిందు భోజనానికి ఆహ్వానిస్తారు. ఆకస్మిక ప్రయాణాలు వాయిదాపడతాయి. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. స్థిరా స్తుల కొనుగోలు యత్నాలు అను కూలిస్తాయి. మీ ఏమరుపాటుతనం, హడావుడి వల్ల వస్తువులు చేజార్చు కుంటారు. వ్యాపారాల్లో కొత్త కొత్త పథకాలతో కొనుగోలు దారు లను ఆకట్టు కుంటారు.

**L మీనం** : ప్రతి చిన్న విషయానికి ఇతరులపై ఆధారపడటం మంచిది కాదు. ప్రైవేటు సంస్థలలోని వారికి యాజమాన్యంతో ఏకీభావం లోపిస్తుంది. భార్య, భర్తల మధ్య మనస్పర్ధలు సమసిపోతాయి. వైద్యరంగాల్లోనివారికి శస్త్రచికిత్సల సమయంలో ఏకాగ్రత అవసరం. ఇసుక, భవన నిర్మాణ కాంట్రాక్టర్లకు ఆటుపోట్లు తప్పవు.

# జాతికి స్వతంత్ర ఫలాలను అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పేడాడ రమణి కుమారి



విశాఖ సిటీః భారత స్వాతంత్ర్యోద్యమంలో కీలకపాత్ర పోషిస్తూ, స్వాతంత్ర్యానంతరం జాతికి స్వతంత్ర ఫలాలనందించిన ఘనత జాతీయ కాంగ్రెస్ పార్టీదేనని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పేడాడ రమణి కుమారి తెలియజేశారు.

శనివారం విశాఖ నగర పార్టీ కార్యాలయంలో 135వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పేడాడ రమణి కుమారి పార్టీ పతాకాన్ని ఎగురవేసిన అనంతరం మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రమణి కుమారి మాట్లాడుతూ 1947లో దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత కాంగ్రెస్ ను రాజకీయ సంస్థగా కాకుండా, ఒక స్వచ్ఛంద సంస్థ గా మార్చాలని గాంధీ తన మరణానికి ఒక రోజు ముందు భావించారు. స్వాతంత్ర్య భారత దేశంలో జరిగిన సాధారణ ఎన్నికల్లో అత్యధిక పర్యాయాలు కాంగ్రెస్ విజయం సాధించి అధికారంలోకి వచ్చింది. ప్రపంచంలోనే అతి పురాతన ప్రజాస్వామ్య రాజకీయ పార్టీలలో ఒకటిగా కొనసాగుతున్న భారత జాతీయ కాంగ్రెస్ కు ప్రస్తుతం రాహుల్ గాంధీ అధ్యక్షులుగా నాయకత్వం వహిస్తున్నారు. 1947లో దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఎక్కువ కాలం 49 సంవత్సరాలు అధికారంలో ఉన్నది కాంగ్రెస్ పార్టీ. ప్రస్తుతం పంజాబ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్ ఘడ్ లలో ఈ పార్టీ అధికారంలో ఉందని రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పేడాడ రమణి కుమారి పేర్కొన్నారు.

**రాష్ట్రంలో పార్టీ పూర్వ వైభవానికి కృషి చేస్తాం**

సమైక్య ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో కాంగ్రెస్ పాత్ర కీలకంగా ఉండేదని, రాష్ట్ర విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్‌లో పార్టీలో కొన్ని కారణాల వలన అధికారంలో లేకపోయినా, బడుగు బలహీన వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీతోనే ఉన్నారని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ఉండే నాయకులు, కార్యకర్తలు ఎంతో మంది ఉన్నారని, వారందరి సమన్వయంతో, ప్రజల సహకారంతో రాష్ట్రంలో పార్టీ పూర్వ వైభవానికి కృషి చేస్తూ అధికారం చేపట్టే దిశగా అడుగులు వేస్తామని రమణి కుమారి తెలియజేశారు.



**గ్రేటర్ గెలుపే లక్ష్యంగా పని చేస్తాం**
**నగర అధ్యక్షుడు సంకు వెంకటేశ్వర రావు**

నగర పార్టీ కార్యాలయంలో జరిగిన జాతీయ కాంగ్రెస్ పార్టీ 135వ వ్యవస్థాపక దినోత్సవంలో పాల్గొన్న విశాఖ నగర అధ్యక్షుడు సంకు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మునిసిపాలిటీగా ఉన్న విశాఖను గ్రేటర్ స్థాయికి తీసుకువచ్చి మహా నగరంగా అభివృద్ధి చెందడం కాంగ్రెస్ హయాంలోనే జరిగిందని విశాఖ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంకు వెంకటేశ్వరరావు తెలియజేశారు.

ఇదేస్ఫూర్తితో రానున్న గ్రేటర్ ఎన్నికల్లో పార్టీ వార్డు స్థాయి నాయకులతో సమాయత్తమై సమన్వయంగా పని చేస్తూ గ్రేటర్ స్థానాన్ని కైవశం చేసుకుంటామని సంకు వెంకటేశ్వరరావు ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మూల వెంకటరావు మరియు కాంగ్రెస్ పార్టీ నగర ముఖ్య నాయకులు, అభిమానులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

## 28వార్డులలో కార్డుల సర్వే

పెద్దాపురం : పెద్దాపురం పురపాలక సంఘమునకు చెందిన 28 వార్డులలో సర్వే చేయబడిన రైస్‌కార్డులు మరియు ఆరోగ్య శ్రీ డేటా అర్హులైన మరియు అనర్హులైన అభ్యర్థుల జాబితాను సంబందిత 14 వార్డు సచివాలయాలలో ప్రజల పరిశీలన నిమిత్తం ఉంచడమైనది. కావున సంబందిత సచివాలయము నందు రైస్ కార్డులు మరియు ఆరోగ్యశ్రీ కార్డుల జాబితా చూసుకొని అభ్యంతరములు ఉన్న మీమీ సచివాలయ అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీకి వ్రాత పూర్వకముగా తెలియజేయవలసినదిగా పట్టణ ప్రజలను కోరడమైనది.

FINANCE
ఒన్లీ రిటైర్డ్ పెన్షనర్లకు మాత్రమే
రూ. 30వేల నుండి 3 లక్షల వరకు
విశాఖ నుండి విజయవాడ వరకు
మధ్యలో ఎక్కడైనా సరే స్పాట్ ఫైనాన్స్
(with A/c Pay) చేయబడును.
JK అసోసియేషన్ సర్వీసెస్
Govt. Reg. No. 136/2009 (నో బ్రోకర్స్)
93969 99669

2020 డైరీలు, క్యాలెండర్లు హోల్‌సేల్
భారతీయ స్టేషనరీ & బుక్ సెంటర్
పూర్ణామార్కెట్ కార్ పార్కింగ్ ఎదురుగా
విశాఖపట్నం 530001
98499 92338, 2561749,

**PUBLIC NOTICE**

This is for notice of the general public that a political party is proposed to be registered by the name of JANAJEEVAN PARTY (name of the party). The Office of the party is located at D. No. 1-225/4, Pavan Kumar Residence, GF-3, Susarla Colony, Baji Junction, VSP -27, Andhra Pradesh. This Party has submitted application to the Election Commission of India, New Delhi for its registration as Political Party under Section 29A of the Representation of People Act, 1951 - Names / Address of the office bearers of the Party are as follows :

**President / chairman : Kondala Koteswara Rao (Advocate)** D. No. 1-225/4, Pavan Kumar Residence, GF-3, Susarla Colony, Baji Junction, VSP-27, Andhra Pradesh.

**General Secretary / Secretary: kondala Mani Wlo. K. Papa rao** D. No. 1-225/1, Susarla Colony , Baji Junction, VSP-27, Andhra Pradesh.

**Treasurer: Kondala Pankaja Wlo. K. Koteswara Rao**

If any one has any objection to the registration of **JANA JEEVAN PARTY** (name of the proposed Party) they may send their Objection with reasons there of, to the Secretary (Political Party) Election Commission of India, Nirvachan Sadan, Ashoka Road, New Delhi - 110001 within 30 days of the publication of this notice.

**నోటీసు**
**మహారాజశ్రీ పెద్దాపురం జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**O.S.No.33 of 2019**
**Between:**
జంగా వెంకట రెడ్డి ...వాది
మరియు
జంగా వీర రాఘవ రెడ్డి అండ్ అదర్స్ ...ప్రతివాదులు
**To**
1వ ప్రతివాది:
జంగా వెంకట రెడ్డి @ బుల్లిరెడ్డి S/o. సత్యం 47 సంలు. Opp Door No.15-14,C/o. పులగం పుల్లా రెడ్డి గారు, ఎర్ర గొల్ల వీధి, బిక్కవోలు-533343 తూ గో.జిల్లా.

పై నెంబరు దావా లో మీకు శ్రీ కోర్టు వారు ఎన్నిసార్లు నోటిసులు పంపినను అందుకొనక పోవుటచే కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం మీరు ది 6-01-2020 వ తేదీన ఉదయం 10-30 గంటలకు కోర్టు వారి ఎదుట స్వయముగా గాని న్యాయవాది గారి ద్వారా గాని హాజరు కావలెను. లేనిచో మీ పరోక్షమున శ్రీ కోర్టు వారు తీర్పు చెప్పగలరని యిందు మూలముగా తెలియ చేయడమైనది.

సారా రామచంద్ర రావు
సారా మురళీ శ్రీనివాస్
న్యాయవాదులు
సారా వారి వీధి
పెద్దాపురం
సెల్ నెం: 9885071506 & 8555003100

పెద్దాపురం
తేది: 27-12-2019

## ఏబీవీపీ ఆధ్వర్యంలో 38వ రాష్ట్ర మహాసభల పోస్టర్ విడుదల

భీమునిపట్నం : ఎబివిపి ఆధ్వర్యంలో జనవరి 4,5,6 తేదీలలో అనంతపురం లో జరగనున్న ఎబివిపి38వ రాష్ట్ర మహాసభలు పోస్టర్ విడుదల చేసినట్లు జిల్లా కన్వీనర్ లొడగల అచ్చిబాబు తెలిపారు. స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఈ పోస్టర్ ను ఆనందపురం సి.ఐ వై.రవి,లొడగలవానిపాలెం సర్పంచ్ లొడగల రమణ ల చేతులమీదుగా విడుదల చేసినట్లు తెలిపారు.ఎబివిపి ఆద్వర్యం లో అనేకమంది గొప్ప మహానుభావులు ఊపిరి వదిలిన నేల అనంతపురం లో ఈ సభకు విద్యార్థులు, నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు ఎం.ఎస్. నారాయణ, రవి,చిన్న శ్రీను,మహేష్, రాముడు,అప్పలనాయుడు, రమణ తదితరులు పాల్గొన్నారు.

## సిఎంజగన్ అన్నను కలిసిన సిఇసి సభ్యులు పైలా



పరవాడ : రాష్ట్రముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిన్ని విశాఖ విమానశ్రయంలో శనివారము వైసిపి సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పైలశ్రీనువాసురావు మర్యాదపూర్వకంగా కలిసి ఘన స్వాగతము పలికారు.

## పాఠశాలల్లో వృత్తివిద్యా కోర్సులకు ఐఎల్ & ఎఫ్ఎస్ స్కిల్ డెవలెప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ వారిచే ఇంటర్వ్యూలు



యానాం : యానాంలోని ఐదు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో వృత్తివిద్యా కోర్సులు ప్రారంభించడానికి ఐఎల్ & ఎస్ఎస్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (వొకిషనల్ ట్రైనింగ్ పార్టనర్ గా) సమగ్ర శిక్షా డిస్టిక్ ప్రోగ్రామ్ కో ఆర్డినటర్ శివరాజ్ మీనా ప్రాంతీయ పరి పాలనాధికారి గారితో ఒప్పందం కుదుర్చుకున్న విషయం తెలి సిందే. ఈ క్రింది పాఠశాలల్లో నిర్వహించు కోర్సులకు 1. కమలా నెహ్రూ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల,యానాం : బ్యూటీ & వెల్‌నెస్ కోర్సు 2. మహాత్మాగాంధీ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, యానాం : మల్టీ స్కిల్ ఫౌండేషన్ కోర్సు 3. పెరుంతలైవార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, గిరియాంపేట : మల్టీ స్కిల్ ఫౌండేషన్ కోర్సు 4. ఎస్.కె.ఎస్.పి.వి.ఆర్.ఎన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కనకాలపేట : బ్యూటీ %డ% వెల్నెస్ కోర్సు 5. రాజీవ్ గాంధీ ప్రభుత్వ ఇంగ్లీషు మీడియం పాఠశాల, యానాం : మల్టీ స్కిల్ ఫౌండేషన్ కోర్సు సంబంధించి పాఠశాలలో ట్రైనర్స్ కోరకు శనివారం ఉదయం 9గంఎఎల నుండి స్థానిక కమలా నెహ్రూ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో ఐఎల్ & ఎస్ఎస్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ వారు ఇంటర్వ్యూలు నిర్వహించారు.

మల్టీ స్కిల్ ఫౌండేషన్ కోర్సుకు గాను 32 మంది అభ్యర్థులు హాజరుకాగా, బ్యూటీ& వెల్‌నెస్ కోర్సుకు సంబంధించి 8 మంది అభ్యర్థులు హాజరైయ్యారు.

ఈ ఇంటర్వ్యూలను ఐఎల్ & ఎస్ఎస్ స్కిల్ డెవల 200ప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్, విజయవాడ రిజనల్ హెడ్ ఆర్. పురుషోత్తం, దుర్గాప్రసాద్, సురేష్, శివ బృందం ఇంటర్వ్యూలు నిర్వహించారు.

## సమతా కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఉచిత మెగా నేత్ర వైద్య శిబిరం




విశాఖపట్నం : సమతా కళాశాల ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా 2వ రోజు ఎన్ఎస్ఎస్ యూనిట్1 ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా డాక్టర్. సతీష్ గారు,డాక్టర్. మాధవ్ రెడ్డి, డాక్టర్.కార్తీక్ కిమ్స్ ఐకాన్ ఆసుపత్రి నుండి వచ్చి పాఠశాల విద్యార్థులకు మరియు సంతపాలెం గ్రామ ప్రజలకు, చుట్టుప్రక్కల ఉన్న పరిసర ప్రాంతాల వారికి నేత్ర పరీక్షలు నిర్వహించి వారికి సరిపడా మందుల్ని పంపిణీ చేయడం జరిగినది.

అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థులకు మ్యూజి కల్ ఛైర్ ఆటను నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్.ఎస్. విజయ రవీంద్ర, ఆంధ్రా యూనివర్సిటీ ఎన్.ఎస్.ఎస్ కో-ఆర్డి నేటర్ ఎస్ హరినాథ్ గారు కళాశాల డైరెక్టర్. జి. శ్రీనివాసరావు, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ లు జి.వెంకటేశ్వరరావు, డాక్టర్. బి.రాజేష్ కుమార్,పాఠశాల హెచ్ఎం జీ.వి.కృష్ణవేణి, పాఠశాల ఉపాధ్యాయులు, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు మరియు పాఠశాల విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## 4కేసులలో నలుగురు ముద్దాయిలు

**- 85లీటర్ల నాటు సారాయి - ఒక మోటర్ బైక్ స్వాధీనం - 400 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం**



పెద్దాపురం : పెద్దాపురం ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నాటు సారాయి మరియు అక్రమ మద్యం అరికట్టుటకై అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ (ఎన్ ఫోర్స్ మెంట్) కాకినాడ వారి ఆదేశముల మేరకు యూనిట్ రైడ్స్ లోభాగంగా పెద్దాపురం ప్రొహిబిషన్,ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది, మరియు కాకినాడ ఎన్‌ఫోర్స్‌మెంట్ కాకినాడ వారి వారి సిబ్బందులతో కలసి పెద్దాపురం, జగ్గంపేట, గండేపల్లి, రంగం పేట మండలములలో సంయుక్త దాడులు నిర్వహించడమైనది. ఈ దాడుల్లో జగ్గంపేట మండలం జగ్గంపేట గ్రామంలో సిమ్మా దుర్గారావు అను వ్యక్తిని 10లీటర్ల సారాయితో, రంగం పేట మండలం దొడ్డి గుంటలో కె. విజయరత్నంను 20 లీటర్ల సారాయితో 400 లీటర్ల బెల్లంఊటతో గండేపల్లి మండలం మురారి గ్రామంలో మేడిశెట్టి శ్రీనుని 45 లీటర్ల సారాయిని రవాణా చేయుచున్న బైక్ తో పట్టుకుని అరెస్ట్ చేయడమైనది. మరియు పెద్దాపురం మండలం జె. తిమ్మాపురంలో పిల్లి మహలక్ష్మి అను స్త్రీని 10లీటర్ల సారాయితో పట్టుకుని అరెస్ట్ చేయడమైనది. అరెస్టయిన 4గురు ముద్దాయి లను రిమాండ్ కి పంపించడమైనది ఈ దాడుల్లో పెద్దాపురం స్టేషన్ ఎంఆర్‌కె. దాస్, కె. తాతారెడ్డి, జె.జయకుమార్, మోహన్రావు శ్రీనివాసరావు మరియు తదితర ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా గ్రామ రెవెన్యూ అధికార్ల సంఘం 2020 నూతన డైరీ ఆవిష్కరణ



సబ్బవరం : నూతన సంవత్సరంను పురస్కరించుకుని జిల్లా గ్రామ రెవెన్యూ అధికార్ల సంఘం ఆధ్వర్యంలో 2020 సంవత్సరం డైరీ మరియు క్యాలెండర్‌ను ఆవిష్కరణ కార్యక్రమం గ్రామ రెవెన్యూ అధ్యక్షుడు సబ్బవరపు త్రినాధ రామకాసు అధ్యక్షతన విశాఖపట్నం జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంలో శుక్రవారం 2020 నూతన సంవత్సర డైరీ మరియు క్యాలెండర్లకు జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ మాట్లాడుతూ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, పాడి పంటలు బాగా అభివృద్ధి చెందాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అమలవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జెసి శివ శంకర్ మరియు వేణు గోపాల్ రెడ్డి, డిఆర్ఓ ఎమ్ శ్రీదేవి, కలెక్టర్ కార్యాలయం ఏఓ ఏ.శ్రీనువాసరావు, జిల్లా గ్రామ రెవెన్యూ సంఘం అధ్యక్షులు ఎస్.టి రామకాసు జిల్లా కార్యదర్శి జి. పేతూరు, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఈర్లి శ్రీరామ్మూర్తి, రాష్ట్ర ట్రెజరీ బి. శ్రీనువాసరావు, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి జి.దేవరాజు విశాఖపట్నం డివిజన్ అధ్యక్షులు పి.వెంకటఅప్పారావు, మరియు గ్రామ రెవెన్యూ అధికార్ల తదితరులు పాల్గొన్నారు.

## 8న జరుగు దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

నాతవరం : జనవరి 8న జరుగు దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని విఒఎల జిల్లా అధ్యక్షులు సిహెచ్.రూపాదేవి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విఒఎల మూడేళ్ల కాలపరిమితి పరిమతి జిఒను పూర్తిగా రద్దు చేసి కనీస వేతనాలు, పిఎఫ్, ఇఎస్‌ఐలను అమలు చేయాలన్నారు. అలాగే ఐదు నెలలగా పెండింగ్‌లో ఉన్న వేతనాలును వెంటనే పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. గ్రామాల్లో విఒఎలపై జరుగు రాజకీయ వేదింపులు, తొలగింపులను విరమించుకోని, తొలగించిన వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమలో సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు, సిఐటియు మండల కార్యదర్శి జి.త్రినాధ్, ఎన్.బుజ్జి, కెపి.నాయుడు, ఎన్.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## చోడవరంలో ఉత్సాహంగా రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలు



చోడవరం : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో రాష్ట్ర స్థాయి జూనియర్ కళాశాలల త్రోబాల్ పోటీలు శనివారం ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. కళాశాల ప్రిన్సిపాల్ అన్నపూర్ణ, పీడీ గోతిరెడ్డి రాంబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జిల్లా ఆర్.ఐ.వో సుజాత పాల్గొని ప్రారంభించారు. మొత్తం కృష్ణా, నెల్లూరు, కడప, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, కర్నూలు, చిత్తూరు జిల్లాలకు చెందిన బాలబాలికల జట్లు పాల్గొన్నాయి. ఆదివారం పోటీలు కొనసాగనున్నాయి.

## తాణాంలో ఉచిత పశువైద్యశిబిరము

ముఖ్య అతిథిగా ఎడీ రామకృష్ణకీర్తి హాజరు




పరవాడ: పరవాడ మండలము తాణాం గ్రామంలో శనివారము లుపిన్ పౌండేషన్ అద్వర్యంలో ,పశు సంవర్ధిక శాఖ సహాయముతో ఉచితపశు వైద్యశిభరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పశుసంవర్ధకశాఖ అసిస్టెంట్ డైరక్టర్ డాక్టర్ రామకృష్ణకీర్తి హజరై అయన చేతులు మీదగా శిభరాన్ని ప్రారంభించారు. అనంతరము అయన మాట్లడుతూ లుపిన్ కంపెను సహకారముతోనే రైతులు వద్దకు వచ్చి పశువులుకు తనిఖీలు,వ్యాది నిరోదిక టీకాలు, వైద్యము సకాలములో అందిస్తున్నామనీ తెలిపారు. రైతుభరోసా, వైయస్ అర్ పశునష్ట పరిహరపదకాలు ప్రతి ఒక్క లబ్దిదారుడు వినియోగించుకోవాలనీ కోరారు.రైతులుకు ఉచితముగా మినరల్ మిక్స్చర్ ప్యాకెట్లు పంపిణీ చేసారు. రైతులు వద్దనుండి ఈవైద్యశిభరానికి విశేషస్పందన లభించింది. ఈ కార్యక్రమంలో పశు వైద్యాదికారి డబ్లూ.రాంబాబు,జెవిడి స్వామి నాయుడు లుపిన్ పౌండేషన్ మేనజర్ యస్.అర్జున్, గ్రామ అభివృద్ధి కమిటి అద్యక్షలు,కార్యదర్శి సుందర్ రావు, పైలశ్రీను మరియు పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ కేంద్రంగా క్రీడా యూనివర్సిటీ

ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రసాదరెడ్డి

ఏయూ : విశాఖలో కేంద్రంగా క్రీడా యూనివర్సిటి ఏర్పాటుకు కృషి చేస్తామని ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి వెల్లడించారు.శనివారం ఏయూ వ్యాయామ విద్యావిబాగం జిమ్ లో ఆల్ ఇండియా యూనివర్సిటి మహిళా కిక్ బాక్సింగ్ పోటీలును ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంబించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ విశాఖ పరిపాలనా రాజధానికా ముఖ్యమంత్రి ఇచ్చిన ప్రకటనను ప్రజలు అందరూ స్వాగతిస్తున్నారని, ఇది మంచి నిర్ణయంగా తెలిపారు. అలాగే విశాఖ క్రీడలకు నిలయంగా ఉందని, విద్యార్థులు తల్లి దండ్రులు పిల్లలను క్రీడల్లో పాల్గొనే విందంగా సహాకారం అందించడం పట్ల అభినందించారు. మిగతా విద్యార్థులకు ఆదర్సం కావాలన్నారు. క్రీడల్లో పాల్గొంటున్న విద్యార్థిణులు చూసి హైస్కూల్ పిల్లల్లో అవగాహన కల్పించాలని సూచించారు. వర్సిటి లో గత ఏడాది ఆల్ ఇండియూ యూనివర్సిటి పురుషులు, మహిళలు కిక్ బాక్సింగ్ క్రీడలు నిర్వహించడం జరిగిందని మరలా రెండవ సారి కూడా వర్సిటిలో క్రీడలు నిర్వహించడం తో పాటు దేశ వ్యాప్తంగా 200 కి పైగా క్రీడాకారులు పాల్గోనడం పట్ల కిక్ బాక్సింగ్ మహిళా క్రీడాకారులను ప్రశంసించారు. అనంతరం వ్యాయామ విద్యా విభాగంలో డాక్టర్ చిన్నారెడ్డి ఈనెల పదవీ విరమణ చేస్తున్న నేపధ్యంలో ఆయనను వర్సిటి తరపున ఘనంగా సత్కరించారు. అనంతరం ఆల్ ఇండియా యూనివర్సిటి కిక్ బాక్సింగ్ పోటీలు ను ప్రారంబించారు. ఈ కార్యక్రమానికి ఏయూ వ్యాయామ విద్యా విభాగం డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్‌సైన్స్, ఆచార్య ఎన్ విజయమోహన్ అద్యక్షత న జరిగా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆల్ ఇండియా యూనివర్శిటి మహిళా కిక్ బాక్సింగ్ లో దేశ వ్యాప్తంగా వివిధ యూనివర్సిటి క్రీడాకారులు పాల్గొంటున్నారన్నారు. ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. క్రిష్ణమోహన్, ఏయూ కాలేజ్ ఆఫ్ ఆర్ట్ ప్రిన్సిపాల్ ఆచార్య జి. సత్యనారాయణ, ఏయూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాసరావు, ఏయూ వ్యాయామ విద్యావిభాగం హెడ్ డాక్టర్ ఎ. పల్లవి, డాక్టర్ కృష్ణారెడ్డి, డాక్టర్ జి.ఎస్. వర్మ, కిక్ బాక్సింగ్ అఫీసియల్స్ అనందబాల, కె. చిన్నారావు, డాక్టర్ శివప్రసాద్, వివిధ యూనివర్శిటి లు నుంచి వచ్చి న కోచ్ లు, మేనేజర్లు క్రీడాకారులు ఎం.పి.ఇ.డి విద్యార్థులు పాల్గొన్నారు.

# ముగిసిన మనబడి నాడు-నేడు శిక్షణా తరగతులు

చోడవరం : పట్టణంలోని స్థానిక విద్యావనరుల కేంద్రంలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న మనబడి నాడు-నేడు మండల స్థాయి శిక్షణా కార్యక్రమం శనివారంతో ముగిసింది. మండల విద్యాశాఖాధికారి పి.అచ్చుతరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు పేరెంట్సు కమిటీ సభ్యులు హాజజరయ్యారు. ఈ కార్యక్రమానికి రీసోర్సు పర్సన్‌గా కె.వి.యం. నాయుడు వ్యవహరించారు.పాఠశాలల నిర్మాణం, మరమ్మత్తు పనులు, తదితర అంశాలపై సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో 29 పాఠశాలలకు చెందిన పేరెంట్సు కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


పేరెంట్సు కమిటీ సభ్యులకు వివరిస్తున్న రీసోర్సు ఉపాధ్యాయులు కె.వి.యం.నాయుడు

## ప్రముఖ బాక్సర్.. వెయిట్ లిఫ్టింగ్ క్రీడా కారుడునమ్మి నాగభూషణం అనారోగ్యంతో మృతి
## ఆయన స్వగ్రామం వద్ద అంజలి ఘటించిన అభిమానులు

కంచరపాలెం : విశాఖపట్నంలో ప్రముఖ బాక్సర్.. వెయిట్ లిఫ్టింగ్ క్రీడా కారుడు .. మొట్టమొదటి సినీ హీరో సూపర్ స్టార్ కృష్ణ వీరాభిమాని నమ్మిన నాగభూషణం శనివారం ఉదయం 11 గంటలకు ఆయన స్వగ్రామం గొల్ల కంచరపాలెంలో ఆయన నివాసంలో మృతి చెందారు. పెద్ద సంఖ్యలో ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి అనేకమంది అభిమానులు ఆయన స్వగ్రా



మం చేరుకొని ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని శ్రద్ధాంజలి ఘటించారు.

అందులో భాగంగా సీనియర్ అభిమాని గాజుల వెంకట్రావు, డోప్ప రమణ, మురళీకృష్ణ, కమల్ కుమార్, సారధి, అప్పలరాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుధాక ర్జాతీయ జర్నలిస్ట్ ల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీను బాబు... ఆయన అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

# అప్పన్నను దర్శించుకున్న పలువురు వైసీపీ నాయకులు

సింహాచలం : సింహాద్రిపై కొలువు తీరివున్న వరాహా లక్ష్మీనా రసింహ స్వామివారిని రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు మరియుపలువురు వైసీపీ నాయకులు శనివారం నాడు దర్శించుకున్నారు సింహగిరి కి చేరుకున్న వీరికి అలయ ఈఓ ఎం వేంకటేశ్వర రావు మేళతాళాలు మంగళవాయిద్యాల నడుమ ఘనస్వాగతం పలకగాచ అర్చక స్వాములు పూర్ణ కుంభంతో ఆహ్వానం పలికారు. తొలుత కప్పస్థంభం ఆలింగనం చేసుకోగా స్వామివారికి తమగోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేయించారు. దర్శనాంతరం వేద పండితులు ఆశీర్వచనం పలికారు. అలయ సహయ కార్యనిర్వాహణాధికారి స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదలు అందజేశారు. వీరి వెంట 72 వ వార్డు వైసీపీ నాయకులు కొలుసు ఈశ్వరరావు గంట్ల కిరణ్ బాబు కర్రి సత్తిబాబు లంక సత్తిబాబు దాసరి కనకరాజు



నక్కా ఆనంద్ శ్రీనివాస్ వర్మ నందకిషోర్ మంథా కాళిబాబు ఇతర వైసీపీ నాయకులు అయన వెంట పాల్గొన్నారు.

## థ్యాంక్యూ సిఎం సర్
# విశాఖ ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్‌గా ప్రకటించడం పట్ల హర్షం



విద్యార్థులతో కలసి ర్యాలీలో పాల్గొన్న వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి

**ర్యాలీగా తరలివెళ్లిన విద్యార్థులు**

విశాఖను ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్‌గా ప్రకటించడం పట్ల విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డికి కృతజ్ఞతలు తెలపడానికి ర్యాలీగా తరలివెళ్లారు. ఆంధ్ర విశ్వవిద్యా లయం పరిపాలనా భవనం నుంచి ఏయూ అనుబంధ కళాశాలకు చెందిన ఇంజనీరింగ్, డిగ్రీ విద్యార్థులు పెద్దసంఖ్యలో ముఖ్య మంత్రి సభా కార్యక్రమాలను తరలి వెళ్లారు.

వీరంతా విశాఖను ఎగ్జి క్యూటివ్ క్యాపిటల్‌గా ప్రకటిం చడం పట్ల ముఖ్యమంత్రికి కృతజ్ఞ తలు తెలియజేశారు. ప్లకార్డులు చేతబట్టి ర్యాలీలో పాల్గొన్నారు.

పెద్దసంఖ్యలో విద్యార్థులు హాజరు కావడంతో భారీ ర్యాలీగా వీరు తరలి వెళ్లారు. విద్యార్థుల ర్యాలీని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి ప్రారంభించారు. విద్యార్థులతో కలసి ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన కె.కె.రాజు

మురళీనగర్ : శనివారం నగరానికి వచ్చిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు అద్వర్యంలో నియోజకవర్గ పరిధిలోని పార్టీ శ్రేణులతో కలిసి వెళ్లి ఘనస్వాగతం పలికారు. విశాఖ ను పరిపాలన రాజధాని గా ప్రకటించిన తరువాత మొదటి సారిగా విశాఖ వచ్చిన నేపద్యంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో ప్రజలు స్వచ్చందంగా వచ్చి ముఖ్యమంత్రి కి ఘన స్వాగతం పలికారు. విమాశ్రయం నుండి కె కె రాజు తో పాటు పార్టీ శ్రేణులు పూల వర్షం కురిపిస్తూ రాగా బిర్లా జంక్షన్ నుండి ఉత్తర నియోజకవర్గ కార్యకర్తలు నాయకులు కలిసి బారి ర్యాలీ వచ్చి స్వాగతం పలికీ రైల్వే న్యూ కొలనీ వరకు కొనసాగారు. ఈ కార్యక్రమంలో కె.కె.రాజు తో పాటు ఉత్తర నియోజకవర్గ పార్టీ నాయకులు కె, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా సత్యదేవుని ప్రాకార సేవ



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరి వాసుడైన శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామి వార్కి ధనుర్మాసం శనివారం కావడంతో ప్రాకారసేవ ఘనంగా జరిగింది.ఉదయం 8 గంటలకు శ్రీ స్వామి, అమ్మవార్లను ప్రాధాన రాజగోపురం వద్దకు తోడ్కొని వచ్చి సర్వాంగ సుందరంగా తిర్చి దిద్దిన పల్లకి పై ఆశీనులు గావించి భక్తుల గోవింద నామస్మరణాలు,మేళ,తాళాలు నడుమ శ్రీ స్వామి ,అమ్మవార్లను ముమ్మారు ప్రాధాన రాజ గోపురం చుట్టూ ప్రదక్షిణ గావించారు.ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ అనకాపల్లి.ప్రసాద్.టెంపుల్ ఇన్ స్పెక్టర్ పోల్నాటి. లక్ష్మీనారాయణ,అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

## పదోతరగతి విద్యార్థిని విద్యార్థులకు మోటివేషన్ క్లాసులు

భీమునిపట్నం: చిట్టివలసలో ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జివి ఎంసి ఉన్నత పాఠశాలలో శనివారం ఏ పి ఎన్ టి ఎఫ్ యూనియన్ ఆధ్వర్యంలో భీమిలి జోన్ పరిధిలో ఉన్న నాలుగు ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పదవ తరగతి పబ్లిక్ పరీక్షల ద ృష్ట్యా కావలసిన సన్నద్ధత కొరకు ప్రేరణ మోటివేషన్ క్లాసులు మరియు ఎస్.ఎస్.సి పరీక్షల పరంగా అవసర మయ్యే పరీక్షల కిట్లను విశిష్ట అతిథిగా హాజరైన జీవీఎంసీ డిప్యూటీ విద్యాశాఖ అధికారిని బి లక్ష్మీ నరస, భీమిలి మండల విద్యాశాఖ అధికారిని కె.అమృత బాలమణి,, ఏపీఎమ్‌టిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం రవి సిద్దార్థ, జిల్లా అధ్యక్షుడు పివి చందర్రావు లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు విద్యార్థిని విద్యార్థులకు పరీక్షలకు ఎలా చదువు కోవాలో సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జీవి ఎంసీ ఉన్నత పాఠశాల సూపర్ వైజర్ సత్యనారాయణ, జీవీఎంసీ ప్రాథమిక పాఠశాల సూపర్ వైజర్ దొరబాబు, మున్సిపల్ హై స్కూల్ హెచ్ ఎం సి.హెచ్ సింహాచలం, నెహ్రూ స్కూల్ హెచ్ ఎం డి ఈశ్వరరావు, ఏ పీ ఎమ్ టి ఎఫ్ భీమిలి జోన్ అద్యక్షుడు జి.దుర్గా ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ వై ప్రతాప్ సింగ్ ,ప్రధాన కార్యదర్శి సి.హెచ్.అమర్నాద్ యూనిట్ సభ్యులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ఘనంగా గ్యార్వి షరిఫ్ ఉర్స్ వేడుకలు



కంచరపాలెం : జివియంసి 40 వ వార్డు పరిధి జాకీర్ హుస్సేన్ నగర్ మస్జీద్ -ఈ -అల్ ఖదీర్ ఆధ్వర్యంలో గ్యార్వి షరిఫ్ ఉర్స్ వేడుకలు వరుసగా రెండో రోజు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు కార్య క్రమంలో బాగంగా చిన్నారులు నాతే కలాంలు ఆలపించారు. మౌలన (ముస్లిం మత గురువు) లు ఖురాన్ లో శాంతి సందేశాన్ని వినిపించారు. అనంతరం మర్రిపాలెం పరిశర ప్రాంత ప్రజలకు అన్న దావత్ నిర్వహించారు.

కార్యక్రమాన్ని ఉర్స్ కమిటి అద్యక్షుడు షేక్ నూరి, మస్జీద్ కమిటి అద్యక్షులు మున్న, ఉపాధ్యక్షులు సర్వర్, కార్యదర్శి అన్సర్ వలి పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.

## 17,18,19,20, 21 వార్డు నుండి ర్యాలీగా వెళ్ళిన మహిళలు




భీమునిపట్నం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విశాఖ వస్తున్న నేపథ్యంలో...

మంత్రి అవంతీ ఆదేశాలు మేరకు...

భీమిలి డివిజన్ 17,18,19,20, 21 వార్డు నుండి సుమారు 600 మంది మహిళలను(ఆటోల లో) ర్యాలీగా వెళ్ళారు. ఇందులో విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి ఆర్.ప్రభాకర్ నాయుడు, బోని.సంజీవ్ రావు, అప్పికొంఢ.అప్పలనాయుడు, వై.అప్పారావు, బాకి రమణ రెడ్డి. పాసి సౌర్ణలత, మైలపల్లి. లక్ష్మణరావు, కాసరపు.చిన ఎల్లాజీ, వాసుపల్లి.కొండబాబు, అల్లిపిల్లి. నరసింగరావు, తదితరులు పాల్గొన్నారు.

## లక్కవరం టెన్త్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ వితరణ

చోడవరం : మండలంలోని లక్కవరం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 57 మంది విద్యార్దినీ, విద్యార్దులకు శనివారం స్టడీ మెటీరియల్స్ అందచేశారు.స్థానిక స్టార్ బాయ్స్ అబ్దుల్ కలాం సొసైటీ వారిచే సుమారు 10 వేల రూపాయలు విలువైన మెటీరియల్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.జె. సుందర్ సింగ్ చేతుల మీదుగా అంద చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ కర్రి సింహాచలం,వైస్ ఛైర్మన్ ముదునూరు ధనలక్ష్మి, సభ్యులు వి.వి .రమణ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్దుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.


విద్యార్దులకు స్టడీ మెటీరియల్స్ అందచేస్తున్న ప్రధానోపాధ్యాయులు జి.జె.సుందర్ సింగ్ తదితరులు

## డాజిల్ - 2కె19 నందు ఆదిత్య బి-స్కూల్ విజయదుంధుబి



విశాఖసిటీ: ఇటీవల కాకినాడ ఆదిత్య డిగ్రీ కళాశాల శ్రీకాకుళం వారు నిర్వహించిన రాష్ట్రస్థాయి మేనేజ్‌మెంట్ ఈవెంట్ 'డాజిల్'2కె19 నందు తమ అద్భుత ప్రతిభలో ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌తో సహా పలు బహుమతులు సాధించారు.

విజేతల వివరాలు : ఆదిత్య బి-స్కూలు, విశాఖపట్నం

**హి & ప్రదుక్విత విన్నర్స్** : ఎస్.సంయుక్త, ఎ.హారిక, రోషిణి (3వసం॥ం బివిఏ).

**హి & ప్రదుక్విత రన్నర్స్** : జ్యోతి ప్రసాద్, లహరి, ఎస్.నవ్య (3వ సం॥రం బిబిఏ, బిజినెస్ క్విజ్ విన్నర్స్ : తారక్ సతీష్, భాగ్య వాసంతి, మని భార్గవ, రేవంత్ (3వ సం॥రం బిబిఏ);

**కల్చరల్ సింగింగ్ విన్నర్స్, డాన్స్ విన్నర్స్** : ఎస్.నవ్య, టి.సతీష్ (3వ సం॥రం బిబిఏ) ఈ సందర్భంగా ఆదిత్య స్కూల్ ప్రిన్సిపాల్ డా.కె.జగదీశ్వరరావు అభినందనలు తెలిపారు.

## నర్సీపట్నంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



నర్సీపట్నం: నర్సీపట్నం కాంగ్రెస్ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం 134వ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి మీసాల సుబ్బన్న ముఖ్య అతిధిగా హాజరై పార్టీ జెండా ఆవిష్కరించి కాంగ్రెస్ పార్టీ స్వాతంత్రానికి ముందు ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ ఈ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నంగిన రమణ, సిద్ద తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ పాలనలో విద్యుత్ రంగం నిర్వీర్యం

### మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి

విజయవాడ: గత టీడీపీ పాలనలో విద్యుత్ రంగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ.. పీపీఏ లు ద్వారా తక్కువ ధరకు సోలార్ పవర్ వస్తున్న అధిక మొత్తం లో కోట్ చేశారన్నారు. విద్యుత్ చార్జీల పెంపు లేదని స్పష్టం చేశారు. నాణ్యమైన విద్యుత్‌ను వినియోగదారులకు అందించడమే ధ్యేయం అని పేర్కొన్నారు. రైతులకు పగటి పూట 9 గంటలు విద్యుత్ అందిస్తున్నామని వెల్లడించారు.

## "సరిలేరు నీకెవ్వరు" సూపర్ హిట్ చిత్రంగా నిలుస్తుంది

### డైరెక్టర్ అనిల్ రావిపూడి



విశాఖపట్నం: ప్రపంచవ్యాప్తంగా జనవరి 11న విడుదల అవుతున్న సూపర్ స్టార్ మహేష్ బాబు నటించిన "సరిలేరు నీకెవ్వరు" చిత్రం సంక్రాంతికి సూపర్ హిట్ చిత్రంగా నిలుస్తుందని డైరెక్టర్ అనిల్ రావిపూడి చెప్పారు. డాల్ఫిన్ హోటల్ లో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహేష్ బాబు గత చిత్రాల కంటే ఈ చిత్రం భిన్నంగా ఉంటుందని చెప్పారు. ఈ సినిమాకు అద్భుతమైన కదా కుదిరిందని అలాగే కథకు తగ్గ నటీనటులను కుదిరారని పేర్కొన్నారు.

ఈ చిత్రంలో మహేష్ బాబు నట విశ్వ స్వరూపాన్ని చూస్తారని వెల్లడించారు. హీరోయిన్ గా రష్మిక మందన్న నటించిందని ఆమెకు కూడా ఈ చిత్రం మంచి పేరు తీసుకు వస్తుందని అన్నారు. సీనియర్ నటి విజయశాంతి క్యారెక్టర్ ఈ సినిమాలో హైలెట్ గా నిలుస్తుందని చెప్పారు. ఇక దేవిశ్రీప్రసాద్ అందించిన సంగీతం సూపర్ గా ఉందని అన్నారు. ఈ చిత్రంలోని అన్ని పాటలకు మంచి సంగీతాన్ని ఇచ్చారని పేర్కొన్నారు.

నిర్మాతలు అనిల్ సుంకర దిల్ రాజు లు చిత్రనిర్మాణంలో ఎక్కడా రాజీ పడకుండా ఈ చిత్రాన్ని నిర్మించారని వెల్లడించారు. సూపర్ స్టార్ మహేష్ బాబు అభిమానులకు ఈ సినిమా విందు భోజనం లాంటిధని అని చెప్పారు. సంగీత దర్శకులు దేవిశ్రీప్రసాద్ మాట్లాడుతూ దర్శకుడు అనిల్ రావిపూడి తో తన జర్నీ చాలా బాగుంది అని చెప్పారు.

ఈ చిత్రంలో తను కూడా భాగస్వామి కావడం పట్ల సంతోషంగా ఉందని తెలిపారు. ఈ చిత్రం పాటలు సూపర్ స్టార్ మహేష్ అభిమానులనే కాకుండా ప్రేక్షకులనదరిని కూడా ఆకట్టుకుంటాయని పేర్కొన్నారు. నిర్మాత అనిల్ సుంకర మాట్లాడుతూ ఈ చిత్రాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించామని చెప్పారు. సంక్రాంతి కి మరో సూపర్ హిట్ చిత్రాన్ని ఇస్తున్నట్లు వెల్లడించారు.

## ప్రత్యేక హోదాతోనే రాష్ట్ర అభివృద్ధి

### - తెలుగుశక్తి అధ్యక్షులు బి.వి.రామ్



విశాఖపట్నం: తెలుగుశక్తి ఆధ్వర్యంలో నిర్వహించిన సింహగర్జన సభలో బి.వి.రామ్ మాట్లాడుతూ ప్రత్యేకహోదాతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని అన్నారు. అమరావతి రాజధానిని మార్చే అధికారం మీకెవరిచ్చారని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి అయితే ప్రజల తలరాతలు మార్చేస్తారా? ఒకసారి ప్రధాని నరేంద్రమోడీ శంకుస్థాపన చేసిన తర్వాత రాష్ట్ర రాజధానిని మార్చచ్చా అని తెలుగుశక్తి అధ్యక్షులు బి.వి.రామ్ ప్రభుత్వాన్ని నిలదీశారు. రాష్ట్ర విభజన అనంతరం అన్ని ప్రాంతాలకు సమాన దూరంలో ఉండాలని గత ప్రభుత్వం హయాంలో మీరు ప్రతిపక్షనేతగా ఒప్పుకున్నారు కదా! రాష్ట్ర విభజన అనంతరం రాజధాని లేని ఆంధ్రప్రదేశ్‌కు అమరావతి అద్భుత రాజధానిగా ప్రభుత్వం నిర్మిస్తుందన్న విశ్వాసంతో 29 గ్రామాలకు చెందిన వేలమంది రైతులు తమ భూములు ఇచ్చారని వారు త్యాగానికి సరైన గౌరవం ఇదేనా.

మంత్రులు రోజుకో ప్రకటన చేస్తూ రాష్ట్ర ప్రజలను అంధకారంలోకి నెట్టివేసేశారన్నారు. అమరావతికోసం ఇప్పటికే సుమారు 10 వేల కోట్లు ఖర్చు చేశారు. అమరావతిలో అసెంబ్లీ, సచివాలయం, హైకోర్టు, రాజభవన్‌లు నడుస్తున్నాయని, పైసా ఖర్చు పెట్టకుండా పాలన సాగిస్తున్నారు కదా.

అమరావతి రాజధాని భూమి వ్యవహారంపై ఇన్‌సైడర్ ట్రేడింగ్ జరిగిందంటూ వైఎస్ఆర్‌సిపి నేతలు ఆరోపణలు చేస్తున్నారు.అలాగే విశాఖలో వైసిపి నేతలు ఇన్‌సైడర్ ట్రేడింగ్ చేశారని తెలుగుదేశం నేతలు ఆరోపణలు చేస్తున్నారు కాబట్టి సిబిఐతో విచారణ జరిపించాలని రామ్ డిమాండ్ చేశారు.

రాష్ట్ర అభివృద్ధికి తెలుగుశక్తి ఆటంకం కాదని ప్రత్యేక హోదాపై ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పోరాడితే తెలుగుశక్తి పూర్తి మద్దతు ప్రకటిస్తానని సింహగర్జనసభ ద్వారా ప్రభుత్వానికి తెలియజేశారు.

## ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మోనోటరీ సభ్యులుగా కృష్ణవేణి నియామకం



అన్నవరం: తూ.గో.జిల్లా తొండంగి మండలం గోపాలపట్నం కు చెందిన శ్రీమతి బూరా.క ృష్ణవేణి ని ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మోనోటరీ కమిటీ సభ్యులుగా నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీచేసారని కమిటీ సభ్యురాలు క ృష్ణవేణి తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నా మీద ఉన్న నమ్మకంతో నాకు ఈ భాద్యతలు అప్పగించిన ఈ పదవికి అన్ని విధములుగా న్యాయం చేస్తానని,గ్రామంలో ఎక్కడైనా ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసులు ఉంటే వెంటనే కలెక్టర్ గారి ద ృష్టికి తీసుకొని వెళ్ళి బాధితులకు న్యాయం చేస్తానని.అలాగే అట్రాసిటీ కేసులు ఇన్వెస్టిగేషన్ త్వరగా జరిగేలా క ృషి చేస్తానని అన్నారు.అదేవిధంగా నాపై నమ్మకం ఉంచి నాకు కమిటీ సభ్యులుగా అవకాశం కల్పించిన కలెక్టర్,జాయింట్ కలెక్టర్,సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ గార్కి ప్రత్యేక క ృతజ్ఞతలు తెలియజేసారు.ఈ సందర్భంగా క ృష్ణవేణి నియామకం పై గ్రామంలో పలువురు హర్షం వ్యక్తం చేసారు.

## అన్నవరంలో తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ

### - గ్రామ కమిటీ సమావేశంలో పాల్గొన్న వరుపుల.రాజా,యనమల.కృష్ణుడు



అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరం స్దానిక గౌరీ కళ్యాణ మండపంలో తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా తెలుగుదేశంపార్టీ నాయకులు కార్యకర్తల సమావేశం అన్నవరం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీర్ల.సూరిబాబు ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా వచ్చే స్థానిక పంచాయతీ,ఎంపిటిసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో విజయం సాధించే దిశగా పార్టీ శ్రేణులు పనిచేయాలని ప్రత్తిపాడు నియోజకవర్గం తెలుగుదేశం ఇంచార్జి వరుపుల.రాజా,తుని నియోజకవర్గం ఇంచార్జి యనమల.క ృష్ణుడు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో రాజాల.చిట్టిబాబు,సరమర్ల. మధుబాబు,పలివెల.సతీష్, బండారు. సురేష్,మడ్డు. వీరబాబు,మెరపల.నర్సయ్య మరియు అధికసంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు




# విశాఖ ఉత్సవ్ దృశ్యమాలిక



















# ఘనంగా 'విశాఖ ఉత్సవ్'







# పుష్ప సోయగాలు భేష్!


- వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలతో నివాళి
- 22 ఎకరాల్లో 10 టన్నులతో వివిధ దేశాల పుష్పాల ప్రదర్శన
- ప్రారంభించిన విజయసాయిరెడ్డి, ముత్తంశెట్టి, ఎంవివి సత్యనారాయణ, ద్రోణంరాజు శ్రీనివాస్



సిరిపురం: విశాఖ ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా పుష్ప ప్రదర్శన నిలుస్తోందని రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస రావు అన్నారు. శనివారం డా.వై.ఎస్.ఆర్. సెంట్రల్ పార్క్ నందు ఏర్పాటు చేసిన పుష్ప ప్రదర్శనను మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్ పార్లమెంట్ సభ్యుడు విజయ సాయిరెడ్డి, యంపీ ఏం.వి.వి సత్యనారాయణ, విఎంఆర్డిఏ ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్ రావులతో కలసి ప్రారంభించారు. తొలుత పార్క్‌లోవున్న డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి కాంస్య విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. పార్క్ అంతటా తిరుగుతూ పుష్ప ప్రదర్శనను ఆద్యంతం ఆసక్తిగా తిలకించారు. పలు రకాల పుష్పాలను చూసి వాటి వివరాలను అడి తెలుసుకున్నారు. యోగా హాల్‌లో ఏర్పాటు చేసిన వెజ్ కార్వింగ్, డ్రై ఫ్లవర్స్‌తో చేసిన ఆకృతులను తిలకించి, మ్యూజికల్ ఫౌంటెన్ వద్ద ఆగి సంగీతాన్ని ఆస్వాదించారు. అనంతరం మంత్రి అవంతి పాత్రికేయులతో మాట్లాడుతూ విశాఖ ఉత్సవాలకే ప్రత్యేక ఆకర్షణగా నిలిచేలా పుష్ప ప్రదర్శన ఉందని అన్నారు. పార్లమెంట్ సభ్యుడు విజయ సాయిరెడ్డి మాట్లాడుతూ విశాఖలో ప్రజలను ఆకట్టుకునేలా ప్రతి రోజు ఏదో ఒక వినోద కార్యక్రమం జరిగేలా చూస్తామని తెలిపారు. ఈ పుష్ప ప్రదర్శన 22 ఎకరాల్లో 10 టన్నుల పుష్పాలతో నెదర్లాండ్స్, దక్షిణాఫ్రికా, థాయ్‌లాండ్ తదితర 20 విదేశీ జాతులు, కోల్‌కతా, బెంగూళూర్, ముంబై, హిమాచల్ ప్రదేశ్ తదితర రాష్ట్రాల నుండి 25 జాతుల పుష్పాలతో 60 లక్షల రూపాయల ఖర్చుతో పుష్ప ప్రదర్శనను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. తూలిప్స్, ఆర్కిడ్స్, బర్డ్ ఆఫ్ పారడైస్ , లిల్లీలు పుష్ప జాతులుతో మిక్కి మౌస్, నెమలి, గులాబీ, పూల పుట్ట గొడుగులు తదితర పెద్ద ఆకృతులు మిక్కిలి ఆకట్టుకున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యుడు వాసుపల్లి గణేశ్, విఎంఆర్డిఏ కమిషనర్ కోటేశ్వర రావు, డి సి సి బి అధ్యక్షుడు సుకుమార్ వర్మ, వై.సి.పి ప్రతినిధులు వంశీకృష్ణ యాదవ్, కోలా గురువులు, కొయ్య ప్రసాద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.







థాంక్స్ జగన్ అన్న నినాదంతో... దొండపర్తి రామాలయం. 15వ వార్డు వైస్సార్ పార్టీ కార్యాలయం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రికి స్వాగతం పలుకుతూ వైస్సార్ వార్డు ప్రెసిడెంట్. నీలాపు. సర్వేశ్వరరెడ్డి, కార్యకర్తలు, మహిళాలు, గ్రామ ప్రజలు తండోపతండాలుగా డిఆర్ఎం ఆఫీస్ ఫ్లైఓవర్ బ్రిడ్జి వరుకు విచ్చేసారు స్వాగతం పలికారు.

## ఆ విషయంలో వెనక్కి తగ్గని ద్రవిడ్..

న్యూఢిల్లీ: 'అసలు ఏం జరిగిందో జాతీయ క్రికెట్ అకాడమీ డైరక్టర్ రాహుల్ ద్రవిడ్‌ను అడిగి తెలుసుకుంటాను. సమస్య ఎక్కడ మొదలైందో తెలుసుకొని పరిష్కరిస్తా. నేను బోర్డు అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టాక ద్రవిడ్‌తో ఎన్‌సీఏ విషయమై భేటీ అయ్యాను. కుర్రాళ్లను తీర్చిదిద్దే అంశంలో అకాడమీలో అతని పరిధిని కూడా పెంచాను. అయితే గాయాలకు ఎన్‌సీఏనే చికిత్స చేస్తుంది. పునరావాస శిబిరాలు ఎన్‌సీఏ ఆధ్వర్యంలోనే జరగాలి. భారత ఆటగాడు ఎవరైనా ఇదే పాటించాలి' అని బీసీసీఐ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీ ఇటీవల స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఇందుకు కారణం టీమిండియా ప్రధాన పేసర్ జస్‌ప్రీత్ బుమ్రానే. గత కొంతకాలంగా వెన్నుగాయం కారణంగా బుమ్రా జట్టుకు దూరమయ్యాడు.



**ధాంక్యూ జగనన్న కార్యక్రమంలో..** విశాఖకు విచ్చేసిన జగన్ మోహన్ రెడ్డికి స్వాగతం పలికేందుకు శ్రీకాకుళం జిల్లా నుండి వచ్చిన కార్యకర్తలు నాయకులకు అభివాదం చేస్తున్న మంత్రి ధర్మాన కృష్ణదాసు, శ్రీకాకుళం జిల్లా అధ్యక్షురాలు కిల్లి కృపారాణి, తదితరులు

## ఉత్తరాంధ్ర అభివృద్ధి ప్రదాత

# జగన్‌కు ఘనస్వాగతం



మద్దిలపాలెం: ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధి కొరకు, ఈ ప్రాంతంలో ఉన్న యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించుట కొరకు వికేంద్రీకరణలో భాగంగా విశాఖపట్నంలో ఎగ్జిక్యూటివ్ కేపిటల్‌ను స్థాపించాలని ముఖ్యమంత్రి జగనన్న నిర్ణయాన్ని ప్రతీ ఒక్కరం స్వాగతిస్తున్నామని సీనియర్ వైకాపా మహిళా నాయకురాలు పెద్దింటి మధులత నాయుడు పేర్కొన్నారు.

ఈ ప్రకటన తరువాత విశాఖ ఉత్సవాలకు హాజరైన సీఎం జగన్ మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసేందుకు ఉత్తర నియోజకవర్గంలోని 11వ వార్డులో ధాంక్యూ సీఎం సార్.. అనే నినాదంతో రాజధాని అందరిదీ.. విశాఖ అందరిదీ.. పేరుతో భారీ ర్యాలీ నిర్వహించి సీఎం జగన్‌కు స్వాగతం పలుకుతున్న వారిలో దేవి, సంధ్య మరియు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# దైవబలం ఒక్కటే కష్టాలను నిరోధించగలదు

## ప్రపంచ శాంతి కోసమే జప, తప, హొమాదులు .. పరిస్థితులను గమనిస్తూ కాలాన్ని దాటాలి

## విశాఖ శ్రీ శారదాపీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి



చినముషిడివాడ : నిర్ణయాలు వాయిదాతో పాటు దుందుడుకు చర్యల చేపట్టకుండా వుంటే గ్రహకూటమి కష్టనష్టాలను సునాయాసంగా దాటివేయవచ్చని విశాఖ శ్రీ శారదాపీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామివారు సూచించారు. విశ్వశాంతి కోసం పీఠంలో జరుగుతున్న అతిరుద్రయాగం, లక్షచండీ హొమం రెండవ రోజు కార్యక్రమంలో ఆయన పాల్గొని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారికి విశేషపూజలు నిర్వహించారు. ఈ సందర్భముగా ఋత్వికులను ఉద్దేశించి అనుగ్రహభాషణం చేస్తూ స్వచ్ఛమైన ఉచ్ఛారణ, కఠిన నియమాలు పాటించి యజ్ఞయాగాదులు చేసే ఋత్వికుల వల్ల జనజీవనం ఆశించే ఫలితాలు ఖచ్చితంగా లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. చతుర్థ, షష్టి కూటమివల్ల రాష్ట్రంతోపాటు దేశం ఉత్తన్నమయ్యే విపత్కర పరిస్థితులు విషతుల్యంగా మారకుండా దైవబలము ఒక్కటే నిరోధించగలదని స్పష్టం చేశారు. దీనికి ఉత్తములైన బ్రాహ్మణులు నిర్మలమైన మనస్సుతో యజ్ఞాలు యధాశక్తి చేయాలని పిలుపునిచ్చారు. అదే సమయంలో పాలకులు మరియు సైనికాధికారులు మౌనంగానే పరిస్థితులు గమనిస్తూ నిర్ణయాలు వాయిదా వేసుకుంటే మంచిదని సూచించారు. ఏటువంటి క్లిష్ట పరిస్థితులలోనైన దుందుడుకుడు చర్యలు చేపట్టకుండా మౌనంగానే కాలాన్ని దాటాలని హెచ్చరించారు. అనంతరం దేవదాయ ధర్మాదాయ శాఖ అర్చక ట్రైనింగ్ అకాడమి డైరక్టర్ మరియు పీఠం ఆస్థాన పండితుడు శ్రీ క ృష్ణశర్మ ఆధ్వర్యంలో జరిగిన మంత్రపుష్పార్చాన కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు డా. టి.సుబ్బరామిరెడ్డి మరియు సుమారు 350 మంది ఆంధ్ర, తెలంగాణ నుంచి వచ్చిన ఋత్వికులు పాల్గొన్నారు.





Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 K Phone : 2564353, Fax : 0891-2569004 K e-mail: vijayabhanudaily@gmail.com